జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
NEWS IS RIGHT
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 14 సంచిక 323 విశాఖపట్నం | ఆదివారం 08 ఆగష్టు 2021 | 8 పేజీలు | వెల : 5.00



## చేనేతల కష్టాలను చూశా..
## వారి బాధలు విన్నా: జగన్

అమరావతి,ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని చేనేతల కష్టాలను పాదయాత్రలో కళ్లారా చూశానని, వారి బాధలు విన్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం జాతీయ చేనేత దినోత్సం సందర్భంగా సీఎం జగన్ నేతన్నలందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'చేనేతల కష్టాలను నా 3648 కిలో మీటర్ల సుధీర్ఘ పాదయాత్రలో కళ్లారా చూశా. వారి బాధలు విన్నా. మన ప్రభుత్వం రాగానే వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా అర్హులకు ఏటా రూ. 24వేలు ఇస్తూ వారికి అండగా ఉంటున్నాం. నేతన్నలందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు' అని సీఎం జగన్ ట్వీట్ చేశారు.

## నీరజ్, భజరంగ్‌లను అభినందించిన జగన్



అమరావతి,ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణంతో ఘనమైన ముగింపు ఇచ్చిన భారత అథ్లెట్ నీరజ్ చోప్రాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభినందించారు. జావెలిన్ త్రో ఫైనల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నీరజ్ చోప్రా స్వర్ణం గెలిచిన సంగతి తెలిసిందే. శనివారం జరిగిన జావెలిన్ త్రో తుది పోరులో నీరజ్ చోప్రా 87. 58 మీటర్ల దూరం విసిరి చరిత్ర సృష్టించాడు. అదే సమయంలో టోక్యో ఒలింపిక్స్ రెజ్లింగ్ విభాగంలోకాంస్యం సాధించి కొత్త అధ్యాయం లిఖించిన భజరంగ్ పూనియాను సీఎం వైఎస్ జగన్ కొనియాడారు. అత్తుత్తమ ప్రదర్శన, అంతర్గత బలం కనబరచి.. దేశానికి పతకం సాధించావని భజరంగ్ పూనియాను సీఎం జగన్ అభినందించారు. రెజ్లింగ్ 65 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో సెమీస్‌లో ఓడినప్పటికి కాంస్య పతక పోరులో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. తన ప్రత్యర్థి కజకిస్తాన్‌కు చెందిన రెజ్లర్ దౌలత్ నియాజ్‌బెకోవ్‌కు కనీస అవకాశం ఇవ్వకుండా 8-0 తేడాతో చిత్తుగా ఓడించి.. భారత్‌కు ఆరో పతకాన్ని అందించాడు. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం జగన్ భజరంగ్ పూనియాకు అభినందనలు తెలిపారు.

## రానున్న మూడేళ్లలో కార్యాచరణపై...
# మంత్రులతో మోదీ భేటీ

న్యూఢిల్లీ,ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని నూతన మంత్రివర్గం త్వరలో మూడు రోజులపాటు సమావేశం కాబోతోంది. రానున్న మూడేళ్ళలో అమలు చేయవలసిన కార్యాచరణపై చర్చించబోతోంది. ప్రజాగ్రహాన్ని ఎదుర్కొనడంపై ప్రధానంగా దృష్టి సారించబోతోంది. కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కొనడంలో ప్రభుత్వ వైఫల్యం, పెరుగుతున్న ధరలు, నూతన సాగు చట్టాలపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. బీజేపీ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం, నరేంద్ర మోదీ మంగళవారం నుంచి మూడు రోజులపాటు మంత్రులతో సమావేశమవుతారు. పార్లమెంటు సమావేశాల అనంతరం సాయంత్రం ఆరు గంటల నుంచి ఈ సమావేశాలు ప్రారంభమవుతాయి. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ సిద్ధాంతాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందజేసే ప్రయోజనాలు చిట్ట చివరి వ్యక్తికి సైతం చేరడంపై ప్రధానంగా దృష్టి పెడతారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత జూలై 8న తొలిసారి మంత్రులతో



మోదీ సమావేశమైన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది ప్రారంభంలో ఏడు రాష్ట్రాల శాసన సభలకు ఎన్నికలు జరుగుతాయి. 2024లో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించే విధంగా ప్రజలకు చేరువ కావడంపై చర్చిస్తారు. మరోవైపు కోవిడ్-19 మూడో ప్రభంజనం రాబోతున్నట్లు సంకేతాలు వస్తుండటంతో, దీనిపై కూడా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శనివారం కేంద్ర మంత్రులకు తేనీటి విందు ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఈ విందుకు మోదీ కూడా హాజరవుతారని సమాచారం.

## నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



నెల్లూరు,ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. టీడీపీ సర్పంచులు చెప్పిన పనులు చేయొద్దని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి బహిరంగంగా ఆదేశాలు ఎమ్మెల్యే జారీ చేశారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే... టీడీపీ అభ్యర్థులని ఎలా గెలిపిస్తారంటూ ప్రజలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడించడానికి వైసీపీ చేసిన తప్పేంటి? అని ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశ్నించారు.

## ఏపీ విద్యా చట్టం 1982ను సవరిస్తూ ఆర్డినెన్స్ జారీ



అమరావతి, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము 1982ను సవరిస్తూ శనివారం న్యాయశాఖ ప్రభుత్వ కార్యదర్శి వి.సునీత ఆర్డినెన్స్ చేశారు. ఏదైనా విద్యాసంస్థకు ప్రభుత్వ గ్రాంటును నిలుపుదల చేయడం, తగ్గించడం, ఉపసంహరించుకోవచ్చని ఆర్డినెన్స్ ద్వారా వెల్లడించారు. అలాగే నిర్ణయం తీసుకునే ముందు ఆ సంస్థ మేనేజరుకు ఒక అవకాశం ఇవ్వాలని విచారణ రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆర్డినెన్స్ ద్వారా సూచించారు. విచారణ సమయంలో కూడా గ్రాంటును నిలుపుదల చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ గవర్నర్ పేరుతో ఏపీ న్యాయశాఖ ప్రభుత్వ కార్యదర్శి పేర్కొన్నారు.

# ఖాదీ అభివృద్ధికి కేంద్రం కృషి







### - కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

విశాఖపట్నం బ్యూరో ఆగస్ట్ 7 ప్రజాపాలన : దేశంలోని ఖాదీ పరిశ్రమను ప్రోత్సాహించి చేనేత కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకొనేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. అందులో భాగంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించినట్లు చెప్పారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా పొందూరులోని ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం భవనంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తొలుత నూలు వడుకు యంత్రాలను పరిశీలించి, వివరాలను నేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్మిక సంఘ భవనం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న ఖాదీ కార్మికుల సామూహిక షెడ్ కు ఆమె శంకుస్థాపన చేశారు. తదుపరి నేత కార్మికులు మర యంత్రాలు ద్వారా వస్త్రాలను రూపొందిస్తున్న విధానాన్ని పరిశీలించిన ఆమె వస్త్రాల తయారీకి సంభందించినపూర్తి వివరాలు ఆమె అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఏర్పాటుచేసిన వస్త్ర ప్రదర్శనను తిలకించి, ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను దూరం చేసి, వారిని ఆర్థికంగా ఎదిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. దేశవ్యాప్తంగా చేనేత మెగా క్లస్టర్లను ఏర్పాటుచేసి వారిని ప్రోత్సహించేలా కార్యక్రమాలను రూపొందించామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలోని పొందూరు ఖాదీకి ప్రత్యేకత ఉందని, అయితే ఇక్కడ మెగా చేనేత క్లస్టర్ ఏర్పాటు కాకపోవడానికి నేత కార్మికుల సంఖ్య తగ్గడమే అని చెప్పారు. కావున ఆ సంఖ్యను పెంచుకొని మెగా క్లస్టర్లను ఏర్పాటుచేసుకోవాలని ఆమె కార్మికులకు పిలుపునిచ్చారు. తొలుత ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘానికి రూ. 18 లక్షల చెక్కును ఆమె అందించారు. (మిగతా 2లో..)

## పెద్ద పెద్ద స్కామ్‌లు జరిగాయి.. త్వరలోనే బయటపెడతాం



విజయనగరం,ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: బొబ్బిలిలో 4వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని, మాన్సస్, సింహాచలం ఆస్తుల విషయంలో అవకతవకలు బయటపడ్డాయని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. అవకతవకలకు పాల్పడ్డ ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశామని తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "సింహాచలం భూములు అన్యాక్రాంతమైతే ఛైర్మన్ కాపాడలేకపోయారు. కొన్ని వందల ఎకరాలు అమ్ముకున్నట్లు ఆరోపణలున్నాయి. వాటిని బయటపెడతాం. ఛైర్మన్ కూడా తప్పు చేశారని తేలితే చర్యలు తీసుకుంటాం. పెద్ద పెద్ద స్కామ్‌లు జరిగాయి.. త్వరలోనే బయటపెడతాం. బొబ్బిలి వేణుగోపాల స్వామి ఆభరణాలు కోటలో ఉండాల్సిన అవసరమేంటి?. ఆస్తులు, నగలను కాపాడతాం.. తప్పు చేసినవారిపై చర్యలు తీసుకుంటాం" అని అన్నారు.

**మాన్సస్‌లో వారసత్వ పోరు ప్రభుత్వ దృష్టికి వచ్చింది: బొత్స సత్యనారాయణ**

టీడీపీ అధికారంలో ఉండగా బొబ్బిలి విషయంలో కోర్టుకు వెళ్లాల్సిన పనేముంది?. ఆరోపణ వచ్చినప్పుడు నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధికి ఉండాలి. మాన్సస్‌లో వారసత్వ పోరు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అందుకనుగుణంగానే ఛైర్మన్‌గా ఆ కుటుంబంలో ఉన్న అర్హులైనవారిని ఛైర్మన్‌గా చేశాం. ప్రభుత్వం, మంత్రులపై కావాలనే బురదజల్లుతున్నారు.



## ఉన్నత స్థాయికి ఎదిగి, కళాశాలకు మంచి కీర్తిని తీసుకురావాలి - కళాశాల సిఈఓ వలివేటి మురళీకృష్ణ



చీరాల(ఒంగోలు) ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: : ఎంపికైన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి, కళాశాలకు మంచి కీర్తిని తీసుకురావాలని కళాశాల సిఈఓ వలివేటి మురళీకృష్ణ, ఆకాంక్షించారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 7న, మిరాకిల్ సాఫ్టువేర్ సొల్యూషన్స్, విశాఖపట్నం కంపెనీకి ఇంటర్వ్యూ లు జరిగాయి. ఈ ఇంటర్వ్యూకు వివిధ విభాగాల నుండి 83మంది విద్యార్థులు పాల్గొన్నారు. కంపెనీ ప్రతినిదులు రాత పరీక్ష, హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు చేసి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి సంవత్సరానికి 1.8 నుండి 2.4 లక్షల వరకు జీతం ఉంటుందని, వీరు సాఫ్టువేర్ ట్రైనీస్ గా పనిచేయాల్సి ఉంటుందని, కంపెనీ ప్రతినిది ఎస్. రమేష్ తెలిపారు. ఈ విధంగా విద్యార్థులు ఎంపిక అవ్వటం పట్ల వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల సీఈఓ మురళీకృష్ణ మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి, కళాశాలకు మంచి కీర్తిని తీసుకురావాలని, ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఈఓ ఎలివేటి మురళీకృష్ణ, ప్రిన్సిపల్ డా. పొగడదండ. రవికుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బాజీ షాహిద్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ చేనేత వికాస విభాగం రాష్ట్రకార్యదర్శిగా బొడ్డు వెంకటేష్



చీరాల(ఒంగోలు)ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: : రాష్ట్రంలో చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు అన్వేషించడానికి, చేనేత కార్మికులకు అండగా ఉండటానికి జనసేన పార్టీ ఏర్పాటు చేసిన చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శిగా చీరాల మండలం జాండ్రపేటకు చెందిన బొడ్డు వెంకటేష్ నియమితులయ్యారు. బొడ్డు వెంకటేష్, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంచి అవగాహన కలిగిన నేత. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాంప్రసాద్ సంయుక్త కార్యదర్శి తోట రాజశేఖర్ ఆయనకు అభినందనలు తెలిపారు. సమర్థుడైన నాయకుడికి మంచి పదవి ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్, జిల్లా అధ్యక్షుడు రియాజ్ లకు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖాదీ అభివృద్ధికి కేంద్రం కృషి అలాగే భవన నిర్మాణానికి చెందిన ధ్రువీకరణ

(మొదటి పేజీ తరువాయి)

పత్రాలను ఆమె సంఘ ప్రతినిధులకు అందజేశారు. ఈ పర్యటన కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాజ్యసభ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, జి.వి.ఎల్. నరసింహా రావు,ఉత్తరాంధ్ర శాసన మండలి సభ్యులు పి.వి.ఎన్. మాధవ్, దువ్వాడ శ్రీనివాస్,ఎచ్చెర్ల శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, వీవర్స్ సెల్ రాష్ట్ర సభ్యులు బండారు జై ప్రతాప్ కుమార్,కేంద్ర అదనపు కార్యదర్శి సంజీవ్ కౌశిక్,ఖాదీ గ్రామ పరిశ్రమ కమీషన్ ఆర్థిక సలహాదారు ఆషిమా గుప్త,జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, ఎస్.పి అమిత్ బర్దార్,టెక్కలి సబ్ కలెక్టర్ వికాస్ మర్మాట్, సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములునాయుడు, ఖాదీ పరిశ్రమ సంచాలకులు ఎస్.రఘు, సౌత్ జోన్ డిప్యూటీ సి.ఇ. ఓ ఆర్.ఎస్.పాండే,బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు జి.కె.ప్రసాదరావు, కార్యదర్శి దండ వెంకటరమణ, గ్రామ సర్పంచ్ రేగిడి లక్ష్మి , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలీషా కుటుంబ సభ్యులను పరామర్శించిన జివి.ఆంజనేయులు



నరసరావుపేట, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి : దాచేవల్లిలో టీడీపీ నేతల బృందం నేడు పర్యటించింది. ఎక్సైజ్ పోలీసుల దాడిలో మృతి చెందిన అలిషా కుటుంబ సభ్యులను పరామర్శించింది. అలిషా చిత్ర పటానికి టీడీపీ నేతలు నివాళ్లు అర్పించారు. అలిషా ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో వచ్చిన ముస్లింలు తరలివచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐ కొండారెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. దాచేపల్లిలో పర్యటించిన వారిలో టీడీపీ కీలక నేతలు నక్కా ఆనంద బాబు, లినరసరావుపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులులి , యరపతినేని, నాగూల్ మీరా, అబ్దుల్ అజీజ్, నజీర్, నసీర్ అహ్మద్ ఉన్నారు. మీడియా సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ.. ఎస్ఈబి పోలీసుల తీరును ఖండిస్తున్నాం.మద్యం రవాణా చేస్తున్నారని దాడి చేసే హక్కు ఎస్ఈబికి ఎవరిచ్చారు.సిఎం గారి లిక్కర్ అమ్ముకోవటానికి ప్రజల ప్రాణాలు తీయాలా....మహిళలు, యువకుల పట్ల ఎస్ఈబి అధికారుల వ్యవహరిస్తున్న తీరు దారుణం..ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.అలిషా హత్య ప్రభుత్వ హత్యే.పల్నాడు ప్రాంతం లో తెలంగాణ మద్యం ఏరులై పారుతుందని,గురజాల, మాచర్ల ఎమ్మెల్యే లు లారీలకు లారీలు మద్యం అక్రమ రవాణా చేస్తున్నారు.పల్నాడు లో ప్రతి వైసిపి నేత అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నారు.పెద్దలను వదిలి పేదలపై పోలీసులు ప్రతాపం చూపుతారా.మద్యం దొరికిన కొట్టి చంపే అధికారం ఎక్సైజ్ పోలీసులకు ఎవరిచ్చారు.జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ , ముస్లిం, మైనారిటీ లకు రక్షణ లేకుండా పోతుంది .మద్యం అమ్మే వారిని కొట్టే పరిస్థితి ఉంటే ముందు పల్నాడు లోని వైసిపి ఎమ్మెల్యే లను ముందు కొట్టాలి.సిఐ కొండా రెడ్డి పై హత్య కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలి.మృతుడు అలిషా కుటుంబాన్ని ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలని ప్రభుత్వ ని డిమెండ్ చేశారు.

# లబ్ధిదారులందరూ ఐక్యంగా ఉంటే పలు ప్రయోజనాలు: మంత్రి పేర్ని నాని

మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు అర్బన్ రురల్ హౌసింగ్ స్కీమ్‌లో లబ్ధిదారుల ఇష్ట ప్రకారమే ఇంటి నిర్మాణాలు జరుగుతాయని, గృహ నిర్మాణంలో లబ్ధిదారులందరూ ఐక్యంగా ఒక బృందంగా ఏర్పడితే వ్యయం తగ్గడమే కాక ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) అన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ నుపూరు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం మచిలీపట్నం డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయాలని ప్రభుత్వం భావించిందని ఇందులో భాగంగా జగనన్న ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 లక్షలమంది పేదలకు ఇంటి పట్టాలను అందజేశారన్నారు. ఈ స్థలాల్లో గ్రౌండింగ్ పనులను కూడా దాదాపు పూర్తి చేశారని వివరించారు. మచిలీపట్నం డివిజన్ లో 353 లేవుట్లో 45 వేల ఇళ్ల నిర్మాణం దిశగా ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఏ కేటగిరీల వారీగా ఇల్లు నిర్మించి ఇవ్వాలి, వారికి అవసరమైన సిమెంటు, ఐరన్, ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సంకల్పం మేరకు రాష్ట్రంలో నిరుపేదలకు ఈ ఏడాది లక్ష్యంగా 15 లక్షల గృహాలను నిర్మించేందుకు లబ్ధిదారులను గుర్తించామన్నారు. 500 గృహాలు దాటిన ప్రాంతాల్లో మెటీరియల్ నిల్వ ఉంచేందుకు గోడౌన్‌ను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్లకు ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి నేరుగా తీసుకురావాలన్నారు. జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలు ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా గ్రౌండింగ్ పూర్తయిన




గృహ నిర్మాణంలో పురోగతి సాధించాలని మంత్రి పేర్కొన్నారు. లబ్దిదారులకు కావలసిన మౌలిక వసతులను సత్వరం సమకూర్చాలని, గృహ నిర్మాణ సమయాల్లో వారు ఇబ్బందులు పడకూడదని అన్నారు. కొన్ని మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని, క్షేత్ర స్థాయిలో అధికారులు ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. అనేక స్థలాల్లో పునాది స్థాయి నిర్మాణాల లక్ష్యాల్ని నిర్ణీత గడువు లోపు పూర్తిచేయాలని ఆయన అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ మాధవి లత, పెడన పామర్రు శాసనసభ్యులు జోగి రమేష్, కైలే అనిల్ కుమార్ మచిలీపట్నం ఆర్డీవో ఖాజావలి, హౌసింగ్ పి డి రామచంద్రం, డ్వామా పీడీ సూర్యనారాయణ, డివిజన్ స్థాయి ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏ పి ఓలు అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన చేనేతలందరికీ అండగా ఉంటాం: పి డి సి సి బ్యాంక్ మేనేజర్ వాసు దేవ్ సింగ్



చీరాల(ఒంగోలు)ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: : అర్హులైన ప్రతి ఒక్కరికి, అలాగే సకాలంలో రుణాలు తిరిగి చెల్లించేవారికి, ఎల్లవేళలా అండగా ఉంటామని, చేనేతలకు రుణాల రూపంలో చేయూతనందించేందుకు సిద్ధంగా ఉన్నామని, పి డి సి సి బ్యాంక్ మేనేజర్ వాసు దేవ్ సింగ్ అన్నారు. చీరాల మండలం తోటవారి పాలెం వీవర్స్ కాలనీ లోని, శ్రీ మార్కండేయ చేనేత సొసైటీ వద్ద, అసిస్ట్ సంస్థ మరియు డి కె ఎ వారి సహకారంతో, శ్రీ మార్కండేయ చేనేత సొసైటీ మరియు వెలుగు గ్రామ అభివృద్ధి సంఘం వారి సంయుక్త ఆధ్వర్యంలో, జరిగిన జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో, గౌరవ అతిథిగా పాల్గొన్న పి డి సి సి బ్యాంక్ మేనేజర్ వాసు దేవ సింగ్ మాట్లాడుతూ, రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి నట్లైతే, తిరిగి రుణాలు మంజూరు చేయటం సులభతరమవుతుంది అన్నారు. అర్హులైన చేనేత అందరికీ అండగా ఉంటామని, బ్యాంకుల్లో తీసుకున్న రుణాల బకాయిలను, సకాలంలో చెల్లించి బ్యాంకు వారికి సహకరించాలని, తద్వారా చేయూత అందించేందుకు తమకు అవకాశం కల్పించాలని కోరారు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, 105 మంది సొసైటీ సభ్యులతో, ర్యాలీ నిర్వహించి, అనంతరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సొసైటీలో ఉన్న సభ్యులకు, ఐదు చొప్పున గ్రూపులు ఏర్పాటు చేసి, వారికి రెండు లక్షల రూపాయలను పెట్టీ లోన్స్ గా ఇస్తామని, పి డి సి సి మేనేజర్ చేనేతలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి సి సి బ్యాంక్ మేనేజర్ వాసుదేవ సింగ్, సూపర్ వైజర్ శివారెడ్డి, నోడల్ ఆఫీసర్ ప్రకాష్, డిప్యూటీ డైరెక్టర్ ఎంవి రామారావు, శుభోదయ సొసైటీ ప్రెసిడెంట్ సజ్జా శ్రీను, మార్కండేయ సొసైటీ ప్రెసిడెంట్ బూదాటి నాగేశ్వరరావు, వెలుగు గ్రామాభివృద్ధి సంఘ సభ్యులు, సొసైటీ సభ్యులు, అసిస్ట్ కార్యకర్తలు డి.రాధాదేవి, కె.శ్రీదేవి, పీ.వీ.నరసింహారావు, ఎ.రామకృష్ణ, యం. మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాడం సారె మహోత్సవం.. శాకాంబరి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



చీరాల(ఒంగోలు) ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల అమరా వారి వీధి లోని శ్రీ లక్ష్మీ భవన సమాజం మందిరం వద్ద శ్రీ లక్ష్మీ భవన సమాజ కమిటీ ఆధ్వర్యంలో ఆషాడం సారె ఊరేగింపు అత్యంత ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత శ్రీలక్ష్మి భవన సమాజ కమిటీ అధ్యక్షులు. వల్లంపట్ల శివసుబ్రమణ్యం, కార్యదర్శి కూనిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి మేడా. బాలకృష్ణమూర్తి, ఉప కోశాధికారి వల్లంశెట్టి. శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు పచ్చిపులుసు కృష్ణప్రసాద రావు, ఉపకార్యదర్శి నాగవరపు వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నిర్వహించి , శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం చీర, రవిక, పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు, చలిమిడి, స్వీట్లు లతో కూడిన, ఆషాడం సారె ని, అమ్మవారికి భక్తులు, అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించారు. పెద్దసంఖ్యలో హాజరైన మహిళ భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమ అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పెద్దసంఖ్యలో భక్తులు ప్రత్యేకించి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## కనుమరుగవుతున్న చేనేత రంగానికి జీవం పోసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి - ఏ.పి. పద్మశాలీ కార్పోరేషన్ కృష్ణాజిల్లా డైరెక్టర్ అర్చన

**ఘంటశాల,** ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: కనుమరగువుతున్న చేనేత రంగానికి జీవం పోసిన మహానుభావుడు ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహనరెడ్డి అని ఏ.పి. పద్మశాలీ కార్పోరేషన్ కృష్ణాజిల్లా డైరెక్టర్ కాగితపు అర్చన పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన ఘంటశాల శ్రీ జలధీశ్వర వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలో అధ్యక్షులు తిరందాసు భావనాఋషి ఆధ్వర్యంలో, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పోతన వెంకటేశ్వరరావు అధ్యక్షతన జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకున్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న అర్చన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువుటద్దం చేనేత రంగమనీ, గతంలో దేశ విదేశాల నుంచి ఈ చేనేత వస్త్రాలను ఎగుమతి చేసుకునేవారనీ పాలకుల ఆర్థిక సంస్కరణ దృష్ట్యా వివిధ రకాల పన్నులు విధించటంతో చేనేత రంగం సంక్షబంలోకి నెట్టబడిందనీ ఆవేదన చెందారు. చేనేత వస్త్రాలు దరించేవారు ఉన్నప్పటికీ కార్మికులు వేతనాలు లేకపోవడంతో చేనేతలు వేరే వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. ప్రభుత్వం నేతన్న నేస్తం ద్వారా ఇస్తున్న రూ. 24 వేలు ఇవ్వటంతో నూలు కొనుగోలు చేసి వస్త్రాలు ఉత్పత్తి మార్కెట్ చేయటానికి అవకాశం కల్పించిందన్నారు. అంతేకాకుంగా చేనేత కనుమరుగవుతున్న ఈ తరణంలో నేతన్న నేస్తం ద్వారా రూ. 24 వేలు ఇవ్వటం వేరే వృత్తిలో కొనసాగే నేతన్నలు మళ్ళీ మగ్గం పట్టటం చేనేత రంగానికే ఆదర్శం అన్నారు. అందుకు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 8 మంది వృద్ధ చేనేత కార్మికులను వై.సి.పి.మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్, తదితర నేతలు సన్మానించారు. అనంతరం సొసైటీ నుంచి పంచాయితీ వరకు ర్యాలీగా వచ్చి చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య విగ్రహానికి తదితన నేతలకు పూలదండలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి.యువనేత వేమూరి ప్రవీణ్, ఏ.యం.సీ. డైరెక్టర్ దేవినేని విజయకుమార్, వేమూరి రాజబాబు, జానం సుధాకర్, కాగితపు వెంకటేశ్వరరావు, అకురాతి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లు ఖర్చు చేసి నిర్మించిన తాత్కాలిక ఆసుపత్రులు కూల్చివేత

### ఆర్భాటంగా తెరిచారు -వేగంగా మూసివేశారు

### ఎం. సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక

అనంతపురం, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: మే నెల 24 న అనంతపురంలో రెండు తాత్కాలిక ఆసుపత్రులు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఆర్భాటంగా తెరిచారు. ప్రపంచంలోనే కానీ వినీ ఎరుగని రీతిలో ఉన్నదని సామజిక మాధ్యమాల ద్వారా, టి వి ల ద్వారా ప్రజా ఆరోగ్యానికి ఏమాత్రం వెనుకాడేది లేదని మేకపోతు గాంభీర్యం ప్రకటించారు. అనంతపురం జిల్లాలో రెండు తాత్కాలిక కోవిడ్ ఆసుపత్రులను జర్మన్ టెక్నాలజీ ఉపయోగించి 500 ఆక్సిజన్ పడకల ఆసుపత్రి తాడిపత్రి లో అలాగే 300 ఆక్సిజన్ పడకల ఆసుపత్రి సూపర్స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగ ప్రారంభించి 20 రోజులు అవుతున్నది. పట్టుమని పది రోజులు కూడా నడవకుండా ఆసుపత్రులను మూసివేశారు. కరోనా రెండవ వేవ్ లో ఆక్సిజన్ పడకల కొరత విపరీతంగా ఉండడంతో 6 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నెలరోజులలో ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. ఇక్కడి పడకలు కార్డు బోర్డు తో తయారు చేయడంతో అవి నీరు తగిలితే ఎందుకు పనికిరాకుండా పోతాయి. ఇవి ఏర్పాటు చేసే సమయానికి చాల వార్డులలో సాధారణ పడకలు ఖాళీగా ఉన్నవి. సూపర్స్పెషాలిటీ ఆసుపత్రిలో నాలుగవ అంతస్తులో దాదాపు 60 పడకలు క్యాన్సర్ కేర్ ఆసుపత్రిలో 40 పడకలు ఖాళీగా ఉండేవి. సాధారణ పడకలు ఎప్పుడూ 300 పైగా ఖాళీగా ఉండేవి. సాధారణ పడకలకు ఆక్సిజన్ కాన్సెన్ట్రేటర్లు అమర్చితే సరిపోయేది. అనవసరంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగ పరిచారు. దేశంలోనే అతి పెద్ద ఆసుపత్రి అని ప్రచార ఆర్భాటం తప్ప ఆచరణలో పది శాతం కూడా పనికి రాలేదు. కేవలం కాంట్రాక్టర్లకు డబ్బు సమకూర్చే పనిలో అధికార ఏంత్రాంగం ఆలోచించింది తప్ప ప్రజా ఆరోగ్యాన్ని పటిష్టం చేయడంలో ఘోరంగా విఫలమైనారని అనిపిస్తుంది. థర్డ్ వేవ్ ముందు జాగ్రత్తలు పాటించమని ఒక ప్రక్క చెబుతూ మరో వైపు తాత్కాలిక నిర్మాణాలను ఆసుపత్రులను కూల్చడంలో ఆంతర్యమేమిటో అర్థం కాలేదు. చాల మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కల్యాణ మండపాలు, షాదీఖానాలు ఇచ్చినా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడంలో అంతర్యమేమిటో అర్థం కావడంలేదు. తాత్కాలిక ఆసుపత్రులు కేవలం ఒక ప్రాంతంలో ఎక్కువగా ఉండడం, రాయదుర్గం, గుంతకల్లు, శెట్టూరు, బ్రహ్మ సముద్రం, మడకశిర, హిందూపురం, పెనుకొండ, కదిరి, తనకల్లు, తలుపుల, నల్లమాడ, గోరంట్ల, ఓబులదేవర చెరువు ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యం అందక తీవ్ర ఇబ్బందికి లోనయ్యారు. ప్రజా ఆరోగ్యాన్ని పటిష్ట పరచడానికి ఐ సి యు బెడ్స్, వెంటిలేటర్ బెడ్స్ ,మందులు, బ్లాక్ ఫంగస్ కు సంబంధించిన మందులు జిల్లా నలుమూలలకు పంపిణీ చేయాలి. అలాగే తాత్కాలిక నిర్మాణాలకు ఖర్చు చేసిన ప్రజా ధనాన్ని రెవెన్యూ అధికారుల నుండి, కాంట్రాక్టర్ల దగ్గర నుండి రికవరీ చేయాలని





ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. యం . సురేష్ బాబు, జిల్లా కార్యదర్శి బి ఎన్ ప్రసాద్, అలోక్, చాంద్ బాషా , సోమశేఖర్, రామాంజనేయులు తదితరులు డిమాండ్ చేశారు.

## కారంపూడి ఆదినారాయణ కాలనీలో మహిళ అనుమానాస్పద మృతి

**కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న పోలీసులు**



కారంపూడి, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని ఆదినారాయణ కాలనీలో చీమల పేరమ్మ అనే 35 మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదినారాయణ కాలనీ లో నివసిస్తున్న పేరమ్మ కు ఒక కుమారుడు కలడు. కుమారుడు బీటెక్ కోచింగ్ నిమిత్తం గుంటూరు వెళ్ళాడు. తల్లి కి ఫోన్ చేస్తే ఫోను లిఫ్ట్ చేయకపోవడం తో స్నేహితునికి చెప్పి తమ ఇంటికి వెళ్లి తల్లి చేత ఫోన్ చేయమని చెప్పడం జరిగింది. ఇంటికి వెళ్ళిన స్నేహితునికి అమాంతంగా పేరమ్మ మృతి చెంది ఉండటం చూసి విషయాన్ని ఇరుగు పొరుగు వానికి చెప్పడంతో ఆ ప్రాంత వాసులు సమాచారాన్ని పోలీసులకు అందించారు. గురజాల రూరల్ సిఐ ఉమేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. చుట్టుపక్కల వారిని కూడా పోలీసులు విచారణ జరిపారు. మృతదేహం దుర్వాసన వెదజల్లడంతో సంఘటన జరిగి ఒకటి రెండు రోజులు అవుతుంది అన్న అనుమానాన్ని కూడా పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని గురజాల రూరల్ సిఐ ఉమేష్ కుమార్ తన సిబ్బందితో క్షుణ్ణంగా పరిశీలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కారంపూడి ఎస్సై గల్లా రవికృష్ణ అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గురజాల రూరల్ సీఐ ఉమేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బి.ఎస్.పి.కరపత్రం విడుదల



నందిగామ ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: బహుజనసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యకర్తల సమావేశం ఈనెల21 వ,తేదీన విజయవాడ-తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర అధ్య క్షులు బి.పరంజ్యోతి అధ్యక్షతన జరుగుతుందని ఆపార్టీనాయకులు బచ్చలకూర పుష్పరాజు ఒకప్రకట నలో తెలిపారుఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా రా జ్యసభ సభ్యులు, పార్టీ రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ రా మ్ జీ గౌతమ్ పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు నందిగామలో జానకిరామ య్య కాలనీలోపార్టీనాయకులువిడుదలచేశారు. కర పత్రాల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి శ్రీ బచ్చలకూర పుష్పరాజు, జిల్లా ఇన్ ఛార్జ్ దా సరి కృష్ణ, జిల్లా అధ్యక్షులు శ్రీ కొదమల ప్రభుదాసు, జి ల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బర్రె ఉదయ్ కిరణ్, జిల్లా నా యకులు శ్రీ బంకా మహేష్, నియోజకవర్గ నాయకు లు ప్రత్తిపాటి సూర్యం, కోట నాగేశ్వరావు, మార్కపుడి చంద్రరావు, సురేష్, వేములపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ, 21 వ,తేదీన జరిగే కార్యకర్తల సమావేశానికి పె ద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చే యాలని కోరారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



వీరులపాడు, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: వీరుల పాడు మండలం లోని దొడ్డదేవరపడు గ్రామానికి చెం దిన షేక్ మదర్ సాహెబ్(50) అనే రైతు కు ఒక అ బ్బాయి ఇద్దరు అమ్మాయిలు. షేక్ మదార్ సాహెబ్ కు ఉన్న రెండెకరాల తోనే వ్యవసాయం చేసుకుంటూ ముగ్గురు పిల్లలకు వివాహ శుభకార్యాలు జరిపిం చాడు. కాలానుగుణంగా వ్యవసాయంలో నష్టాలు రా వడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి అప్పులు తీర్చే స్తోమత లేక ఈరోజు పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు అని భార్య షేక్ మస్తాన్ బి మరియు బంధువులు తెలియజేశా రు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి మూడో వర్ధంతి



పెనుగంచిప్రోలు ఆగస్టు 7(ప్రజాపాలన)పెనుగంచిప్రో లు గ్రామంలోనిశ్రీ తిరుపతమ్మ వారి దేవస్థానం నాయి బ్రాహ్మణులు ఈరోజు నాయిబ్రాహ్మణులముద్దుబిడ్డ తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి మూడో వ ర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొలిపాక బ్రహ్మంప్రెసి డెంట్ ఏలూరు గోపి కోశాధికారి చిన్న రంగారావు మ రియు సభ్యులు కొలిపాక వీరస్వామి కొలిపాక కృష్ణ కొలిపాక భాస్కరరావు ఏలూరు చిన్న నాగబాబు ఆ రని ష్ కొలిపాక చిన్న రాము కొలిపాక పెద్ద బ్రహ్మ ఉ ప్పు కోటేశ్వరరావు ఉప్పు నరసింహారావు ఉప్పు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి కమిటీ నియామకం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ చిట్టినగర్ లో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పి ఎ ఆర్ ఎస్) కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి కో కన్వీనర్ నమ్మి అప్పారావు ఆధ్వర్యంలో తొమ్మిది కులాలతో సామాజిక సమానత్వం తో కూడిన పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నూతన కమిటీ కమిటీ నియామకం జరిగింది. ఈ కమిటీ ఇరవై ఆరు మంది సభ్యుల నియామకాలతో పాటు లీగల్ అడ్వైజర్ గా కర్ణాట శివ శంకర్ ఉప్పర (సగర) ను నియమించడం జరిగింది .కన్వీనర్ గా తమ్మిన వెంకటనాగు (నగరాలు) వర్కింగ్ కన్వీనర్ గొల్లగాని భరత్ బాబు (యాదవ్) కో కన్వీనర్ రిక్క గురుమూర్తి (రెడ్డిక)కో కన్వీనర్ సిహెచ్ రామ్మోహన్రావు ( విశ్వబ్రాహ్మణ) కో కన్వీనర్ ఓగ్గు కళ్యాణ్ (పద్మశాలీలు) కో కన్వీనర్ఈగల మోహన్ రావు (యాదవ) కో కన్వీనర్ పొట్టూరి దేవరాజు (నగరాలు) కో కన్వీనర్ కాలింగ వీర్రాజు (యాదవ్) కో కన్వీనర్ దుబాసి భాను (నాయి బ్రాహ్మణ) కో కన్వీనర్ఉప్పు తల శివయ్య (వడ్డెర) కో కన్వీనర్ దుర్గి ప్రభాకర్ (అగ్నికుల క్షత్రియ) కో కన్వీనర్ కార్ గంగాధర్ ( ఎస్సీ మాల) నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి కమిటీ సభ్యులకు నేషనల్ కన్వీనర్ డా. కె. శివ భాగ్యారావు ఐ ఆర్ ఎస్ వి ఆర్ ఎస్, ఆంధ్ర ప్రదేశ్ ఇన్చార్జ్ గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా తెలుగు వైభవ కీర్తి పురస్కారాల కార్యక్రమం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఫిలాంత్రోఫిక్ సొసైటీ రికగ్నైజ్డ్ బై గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో తెలుగు వైభవ కీర్తి పురస్కారాల కార్యక్రమం విజయవాడ ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు జరిగింది. మాతృ భాష అభివృద్ధికి కృషి చేస్తున్న కవులకు సాహితీవేత్తలకు సంస్థలకు కళలకు కాణాచి చారిత్రాత్మక విజయవాడ నగరములో కృష్ణమ్మ సాక్షిగా తెలుగు వైభవ కీర్తి పురస్కారాలను రాజ వంశీకులచే వెంకన్న కిరీట ధారణ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమానికి పురస్కార ప్రదాత డాక్టర్ నందమూరి లక్ష్మీ పార్వతి ఆంధ్ర ప్రదేశ్ తెలుగు సంస్కృతిక అకాడమీ చైర్ పర్సన్,ముఖ్య అతిథి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాజీ మంత్రివర్యులు, శాసనమండలి సభ్యులు మరియు మల్లాది విష్ణు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు వారి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాషువా పురస్కార గ్రహీత డా కత్తమండ ప్రతాప్ అధ్యక్షత వహించారు. శ్రీ రాజారావు వెంకట మహీపతి రామా రత్న రావు-పిఠాపురం సంస్థాన రాజవంశీకులు అతిథిగా పాల్గొన్నారు మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా కె.వి.రెడ్డి ప్రపంచ ప్రఖ్యాత వాస్తునిపుణులు, మేదర సురేష్ చైర్మన్ డ్రీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ, డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు తెలంగాణ ,గూటం స్వామి తెలుగు భాష అభివృద్ధి సమితి అధ్యక్షులు, కొల్లి రమావతి శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు పాల్గొన్నారు. అధ్యక్షుల వారి సభ పరిచయము తర్వాత ప్రముఖుల సమక్షంలో తెలుగు వైభవ కీర్తి పురస్కారాలను ఈ రంగంలో విశేష కృషి చేసిన వారికి. ఇవ్వడం జరిగింది. ఈ పురస్కార గ్రహీతలలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నాయకులు మరియు ప్రముఖ బీసీ నాయకులు అయిన గుంజి నరసింహారావును సత్కరించి తెలుగు వైభవ కీర్తి పురస్కారము అవార్డు ప్రధానం చేశారు. అనంతరం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కో-కన్వీనర్, ఆంధ్ర ప్రదేశ్ నమ్మి అప్పారావు తెలుగు వైభవ కీర్తి పురస్కారం అందుకున్న గుంజి అప్పారావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మొక్కలు నాటుదాం - వాటిని పరిరక్షించుకుందాం



నందిగామ, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: నందిగామ మండలం లోని కేతవీరునిపాడు గ్రామంలో జగనన్న పచ్చతోర ణం కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీలో శా స నసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావ రణ కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు స్వచ్ఛ మైన ప్రాణాలను పొందవచ్చని ,ప్రాణవాయువును అందించే మొక్కలు సైతం మానవ మనుగడలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జ గన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు వనమహోత్సవం 2021 లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కోట్ల మొ క్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని ,పచ్చ దనంలో రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉందని ,దానిని ప్రధమ స్థానానికి తెచ్చేందుకు కృషి చేస్తున్న ట్లు తెలిపారు ,మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించుకునే బాధ్యత కూడా తీసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,ఎంపీడీవో ,సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు మరియు వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. లిఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా చారుగుండ్ల వెంకట లక్ష్మి నారాయణ కొండ



జగ్గయ్యపేట, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి : ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా చా రుగుండ్ల వెంకట లక్ష్మి నారాయణ కొండ ను నియమి స్తూ ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ప్రేమ్ గాంధీ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా శనివారం జగ్గయ్యపేట పట్ట ణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనస భ్యులు సామినేని ఉదయభాను చేతుల మీదగా ని యామక పత్రాన్ని చారుగుండ్ల కొండకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్ర రాష్ట్ర వర్తక వాణిజ్య కమిటీ చైర్మన్ కొత్త పురుషోత్తం, కొత్త సురేష్ కుమార్, తుమ్మల ప్రభాకర్, కఠారి హరి బాబు, చిన్ని దుర్గారావు, టి. శ్రీనివాసబ్రహ్మం తదిత రులు పాల్గొన్నారు.

## సామినేని విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబులెన్స్ డ్రైవర్లు, టెక్నీషియన్లకు సన్మానం



జగ్గయ్యపేటఆగష్టు7ప్రజాపాలన: పట్టణంలో 100 పడకలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ నందు 108 అంబులెన్స్ డ్రైవర్లు, టెక్నీషియన్లుగా విధులు ని ర్వహించిన సందర్భంగా సామినేని విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జగ్గయ్యపేట పట్ట ణంలోని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను నివా సంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాను సామినేని విమలాభాను ఫౌం డేషన్ చైర్మన్ సామినేని విమలాభాను కోవిడ్ కేర్ సెం టర్, ప్రభుత్వ ఆసుపత్రిలో విశేష సేవలు అందజేసిన 108 అంబులెన్స్ డ్రైవర్లు, టెక్నీషియన్లకు చిరుకానుక ను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.


## జాతీయ ఉపాధి హామీ పథకం బకాయిలు వెంటనే విడుదల చేయాలి: పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి



నందిగామఆగష్టు7ప్రజాపాలన:ఆగష్టు 9న జరిగే పట్ట ణం మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాన్ని జయప్ర దం చేయాలని వల్లగిరి గోళ్ళమూడి రుద్రవరం కమ్మ వారి పాలెం రాఘవాపురం గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగినది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నందిగామ కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ 1. రైతు వ్యతిరేక 3 వ్యవసాయ చట్టాలు విద్యుత్ బిల్లును రద్దు చేయా లి. 2. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి ఉన్న చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి 3. పంటల కు మద్దతు ధర గ్యారెంటీ చట్టం తేవాలి. 4. విశాఖ ఉక్కు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ కా ర్పొరేటీకరణ ఆపాలి 5 పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావ సర వస్తువుల ధరలు తగ్గించాలి. 6. ఉపాధి హామీ ని ధులు పెంచి అందరికీ పనులు కల్పించాలి పట్టణ పే దలకు ఉపాధి హామీ పథకం అమలు చేయాలి పెం డింగ్లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలి. కౌలు రైతులకు రక్షణ కోసం చట్టం తేవాలి రుణ స దుపాయం కల్పించాలి. 8. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పెండింగ్లో క్లైంట్స్ ను వెంటనే చెల్లించా లి. 9. సుబాబుల్ టందుకు ఐదు వేల రూపాయలు ఇవ్వాలి ఏఎంసి ద్వారా కొనుగోలు చేయాలిఈ డిమాండ్స్ ఆగష్టు 9న జరుగు నందిగామ మండలం లో ధర్నాను జయప్రదం చేయాలని అన్ని ప్రజా సంఘాల నాయకులు కార్మికులు పాల్గొని ఈ డిమాండ్ సాధిం చాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో లో వ్యవసాయ కార్మిక సంఘం నందిగామ కార్యదర్శి సయ్యద్ ఖాసిం రామారావు నాగేశ్వరరావు ప్రసాద్ వెంకటాయి పాల్గొన్నారు.

## గుంటుపల్లిలో యువకుడిపై దాడి

ఇబ్రహీంపట్నం,ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: స్వల్ప వివాదం ఓ యువకుడిపై దాడికి దారితీసింది. ఈ సంఘటన గుంటుపల్లి రైల్వే గేటు వద్ద శనివారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు ఈలప్రోలు గ్రామానికి చెందిన గరిమెళ్ల కోటేశ్వరరావు (22) గుంటుపల్లి సెంటర్ లో టిఫిన్ చేసేందుకు హొటల్ కు వెళ్లాడు. అదే సమయంలో గుంటుపల్లికి చెందిన యువకుడు టోకెన్ తనకు ముందు ఇవ్వాలని కోరాడు. ఇద్దరి మధ్య స్వల్ప వివాదం జరిగింది. అనంతరం కోటేశ్వరరావు టిఫిన్ చేసి బైక్ పై ఈలప్రోలు వెళ్తుండగా గుంటుపల్లి రైల్వే గేటు పడింది. వేచి ఉన్న కోటేశ్వరరావుపై గుంటుపల్లికి చెందిన సుమారు 15 మంది యువకులు దాడి చేసి గాయపరిచారు. తీవ్ర గాయాలైన యువకుడిని చికిత్స నిమిత్తం విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 08, ఆగష్టు 2021

# ఎన్నాళ్లో వేచిన ఉదయం...

''అనుమానాస్పద ఆధిపత్యం''.. విశ్వక్రీడా యువనికపై భారత హాకీ జైత్రయాత్ర సాగించిన కాలంలో క్రీడాలోకం నివ్వెరపాటుతో వ్యక్తం చేసిన సందేహమది. ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు అవసరమైన బూట్లు కూడా లేని దుస్థితి నుంచి వరుస విజయాలతో హాకీలో మకుటం లేని మహరాజుగా వెలుగొందింది. 1928 నుంచి 1956 దాకా భారత హాకీ చరిత్రలో అదొక స్వర్ణ యుగం. ఒలింపిక్స్‌లో 8 స్వర్ణాలు, ఒక రజితం, రెండు కాంస్యాలు, ఒకసారి ప్రపంచ ఛాంపియన్‌గా, మూడు సార్లు ఏసియాడ్ ఛాంపియన్‌గా తిరుగులేని శక్తిగా నిలిచిన భారత హాకీ జట్టు చివరిసారి 1980 మాస్కో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించింది. ఆ తరువాత నాలుగు దశాబ్దాల పాటు పతకాలు లేని ఎడారిలా మారింది. హాకీ క్రీడలో వచ్చిన ఆధునిక పోకడలను అందిపుచ్చుకోవడంలో వెనుకబాటుతనం ఇందుకు ఒక కారణం. మళ్లీ ఇన్నాళ్లకు టోక్యో వేదికపై భారత్ ఒక కాంస్యం సాధించడం, మహిళల హాకీ జట్టు కాంస్యాన్ని కొంచెంలో చేజార్చుకున్నా చక్కని పోరాట పటిమతో నూట ముప్పై కోట్ల భారత ప్రజల హృదయాలను గెలుచుకుంది. జాతీయ క్రీడ హాకీలో భారత జట్టు మళ్లీ తన సత్తా చాటుతుందనడానికి ఇదొక సూచిక. ఇందుకు మహిళా, పురుష హాకీ ఆటగాళ్లను అభినందించాలి. భారత దేశంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదు. వారిలో ప్రతిభను గుర్తించి పదును పెట్టేందుకు నిర్దిష్ట ప్రణాళికలు కానీ, క్షేత్ర స్థాయిలో ప్రోత్సాహం కానీ, క్రీడా మౌలిక సదుపాయాలు కానీ ఉండడం లేదు. దీనికి తోడు వ్యక్తిగత ప్రధానమైన ఆటలకు ప్రాధాన్యత పెరిగిపోవడం, క్రీడల కార్పొరేటీకరణ, క్రీడల పట్ల పాలకుల అంతులేని నిర్లక్ష్యం ప్రపంచంలో జనాభా పరంగా రెండవ అతి పెద్ద దేశంగా ఉన్న భారత్..టోక్యోలో ఒక్క స్వర్ణం కూడా సాధించలేని దుస్థితికి నెట్టాయనేది నిష్టుర సత్యం.

ఇంతటి అననుకూల పరిస్థితిలోనూ భారత హాకీ జట్లు టోక్యోలో అద్భుతంగా రాణించాయి. పురుషుల హాకీలో బలమైన జర్మనీని 5-4తో ఓడించి కాంస్యాన్ని దక్కించుకోవడంతో పతకం కోసం నాలుగు దశాబ్దాల నిరీక్షణ ఫలించింది. మహిళల హాకీలో కాంస్యం కోసం జరిగిన పోరులో భారత అమ్మాయిలు దృఢమైన బ్రిటన్ జట్టుతో తలపడి 2-0తో ఒక దశలో బాగా వెనుకబడింది. అంతటి ఒత్తిడిలోనూ చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో పోరాడి చివరికి 3-4తో ప్రత్యర్థి చేతిలో ఓటమి చవిచూసింది. కాంస్యం చేజారినా భావి భారత క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అందుకనే అటు పార్లమెంటు ఇటు ప్రజానీకం జేజేలు పలుకుతోంది. హాకీ జట్లు సాధించిన ఈ మహోన్నత విజయానికి ఒడిషా ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం మరువలేనిది. సాధారణంగా స్పాన్సర్‌షిప్ అనగానే కార్పొరేట్ కంపెనీలు ముందుంటాయి. క్రికెట్, టెన్నిస్ లాంటి క్రీడలను స్పాన్సర్ చేసేందుకు పోటీ పడే కంపెనీలు, జాతీయ క్రీడ హాకీ విషయానికొచ్చేసరికి ముఖం చాటేశాయి. అటు ప్రయివేటు కంపెనీలు ఆదరించక, ఇటు కేంద్ర ప్రభుత్వమూ పట్టించుకోని స్థితిలో ఒక రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి హాకీకి స్పాన్సరర్‌గా వ్యవహరించడం ఒక మంచి పరిణామం. ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ స్వతహాగా హాకీ క్రీడాకారుడు కావడం ఈ క్రీడ పట్ల ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపడానికి కారణం కావచ్చు. క్రీడలకు బడ్జెట్‌లో నిధులు తెగ్గోసిన మోడీ సర్కార్ గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. అంతర్జాతీయ స్టేడియాలకు తమ పేర్లు తగిలించుకోవడంలోనూ, అవార్డుల పేర్లను మార్చడంలోనూ చూపుతున్న శ్రద్ధ క్రీడాకారులను ప్రోత్సహించడంలో కేంద్రం చూపడం లేదు. రాష్ట్ర ప్రభుత్వాలందిస్తున్న చేయూతతో ఒలింపిక్స్‌లో పతకాలై మెరుస్తున్న క్రీడాకారులను కేంద్రం తమ ఖాతాలో వేసుకోవడానికి వెంపర్లాడడం సిగ్గుచేటు. 'భేటీ పడావో..బేటీ బచావో' ప్రచారం వల్లే మహిళా క్రీడాకారులు పతకాలు సాధిస్తున్నారనడం ఈ శతాబ్దంలోనే అతి పెద్ద జోక్. ఈ దఫా ఒలింపిక్స్‌లో మరో విశేషం. ప్రధాని స్వయంగా క్రీడాకారులతో ఫోన్లో మాట్లాడటం. ప్రోత్సాహం మంచిదే కానీ అది చేతల్లో ఉండాలి మాటల్లో కాదు. వాస్తవానికి ఆటల్లో భావోద్వేగాలు చాలా ప్రభావం చూపిస్తాయి. అందుకనే కొన్ని సందర్భాల్లో కుటుంబ సభ్యులను కూడా దూరంగా ఉంచుతారు. కానీ కేంద్రం పెద్దలు ఈ సోయి కూడా మర్చిపోయి ప్రచార ఆర్భాటాల కోసం తమ పిఆర్ వ్యూహాలను ఆటగాళ్లపై రుద్దుతున్నారు. ఆటకు ముందు, తర్వాత స్వయానా ప్రధానమంత్రి స్థాయి వ్యక్తి ఫోన్ చేసి మాట్లాడితే ఎంత ఒత్తిడికి గురౌతారోనన్న ఆలోచన కూడా లేకపోవడం శోచనీయం. క్రీడలను పాఠ్యాంశాలుగా చేయాలని, మార్కులు ఇవ్వాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. మౌలిక సదుపాయాలు కల్పించడం, కుల, మత ప్రాతిపదికలను నివారించి ప్రతిభకు పట్ట కట్టడం వంటివాటిపై ప్రభుత్వాలు శ్రద్ధ పెడితే మట్టిలో మాణిక్యాలు విశ్వవేదికలపై తలుకులీనుతాయి. పతకాలు సాధించాక..వరాల జల్లు కురిపించడంతో పాటు పతకాల దిశగా క్రీడాకారులను తీర్చిదిద్దడంలో పాలకులు శ్రద్ధ పెట్టాల్సిన అవసరముంది.

# గోప్యత నిర్వీర్యం..అణచివేత..నిఘా..

భారత్‌లో ఇప్పటికే ప్రజాస్వామ్యం ఎంతో బలహీనపడిందని స్వీడన్‌కు చెందిన వీ-డెమ్ ఇన్‌స్టిట్యూట్ ఒక నివేదికలో పేర్కొంది. 179 దేశాల జాబితాలో భారత్ 90వ స్థానంలో నిలిచింది. అధికారాన్ని శాశ్వతం చేసుకోవడం కోసం భావ ప్రకటన స్వేచ్ఛ, మీడియా స్వతంత్రతను కబళించడం, భిన్నాభిప్రాయాలను అణచివేయడం వంటి చర్యలకు బిజెపి పాల్పడుతోంది. ముంచుకొస్తున్న ముప్పును ఇప్పటికైనా గ్రహించకపోతే ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.

ప్రజాస్వామ్యం ద్వారా పొందిన అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకు భారతీయ జనతా పార్టీ కుట్ర పన్నుతోంది. దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. దీని కోసం 'గోప్యత నిర్వీర్యం..అణచివేత..నిఘా..' అనే ఫార్ములాను అనుసరిస్తోంది. ఓ వైపు రాజ్యాంగబద్ధ వ్యవస్థలను క్రమక్రమంగా నిర్వీర్యం చేస్తూనే.. ప్రజా ఉద్యమాలను అణచి వేస్తోంది. నిర్బంధాలను అమలు చేస్తోంది. ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలైన చట్టసభలు, ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థతోపాటు మీడియాపై నిఘా పెట్టి.. ఎవరైనా తమకు అనుకూలంగా లేనట్టు తేలితే వారిని ముప్పు తిప్పలు పెడుతోంది. అదే విధంగా ప్రభుత్వం వైపు నుంచి పారదర్శకంగా ఉండాల్సిన విధానాల పట్ల గోప్యతను పాటిస్తోంది. 2014లో అధికారాన్ని చేపట్టినప్పటి నుంచి కాషాయ పార్టీ పాటిస్తున్న విధానాలను చూస్తే ఇది స్పష్టమవుతోంది.

అణచివేత.. నిర్బంధం..

ఏడేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం...ఉద్యమకారులను నిరవధికంగా జైళ్లలో పెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం వంటి చర్యలకు పాల్పడుతోంది. ఉగ్రవాదం, తీవ్రవాదం పేరుతో అక్రమ కేసులు బనాయించి బెయిల్ రాకుండా 'ఉపా' (యుఎపిఎ) చట్టాన్ని ప్రయోగిస్తోంది. ముస్లిం యువతను టెర్రరిస్టులుగా, దళితులు, ఆదివాసులను మావోయిస్టులుగా ముద్ర వేసి జైళ్లలోకి తోస్తోంది. మేధావుల గొంతు నొక్కడానికి విచారణ జరపకపోవడంతో సుదీర్ఘ కాలంగా జైళ్లలో మగ్గిపోతున్నారు. ప్రశ్నించే గొంతుకలు లేకుండా చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది. కేవలం బెయిల్ రాకుండా జైల్లో చాలాకాలం ఉంచడం కోసమే, వాస్తవాలతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో రాజద్రోహం కేసులను నమోదు చేస్తున్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న కాలంలో 3762 మంది మీద రాజద్రోహ నేరం మోపితే, నరేంద్రమోడీ పదవీ కాలంలో ఇంతవరకు 7136 మందిని ఈ నేరారోపణతో జైళ్లలో వేశారని... 'ఆర్టికల్ 14' అనే పరిశోధనా సంస్థ తన అధ్యయనంలో పేర్కొంది. 2014 తరువాత పెట్టిన రాజద్రోహం కేసుల్లో 96 శాతం అధికారంలోని రాజకీయ నాయకులను విమర్శించినందుకే పెట్టారని తేల్చింది. అంతేకాకుండా 2016 నుంచి 2019 వరకు మొత్తం 5922 మంది మీద 'ఉపా' కేసులు పెట్టి అరెస్టు చేస్తే, కేవలం 2.2 శాతం కేసులు మాత్రమే రుజువయ్యాయి. ఈ లెక్కలను బట్టి చూస్తే అణచివేత, నిర్బంధం, అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలు లేకుండా చేయడమే బిజెపి లక్ష్యంగా కనిపిస్తోంది.

వ్యవస్థలు నిర్వీర్యం

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిజెపి రాజ్యాంగబద్ధ వ్యవస్థలను క్రమక్రమంగా నిర్వీర్యం చేయడమే కాకుండా రాష్ట్రాల హక్కులను కాలరాస్తోంది. రెండో సారి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాల హక్కులు కాలరాయడం ఎక్కువైంది. కేంద్రీకృత పాలనా వ్యవస్థ వైపు నడవాలన్న ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తున్నట్టు కనిపిస్తోంది. రాష్ట్రాల పరిధిలో ఉండే వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పేలా చట్టం చేసింది. ఒకే దేశం.. ఒకే పన్ను.. అంటూ రాష్ట్రాల ఆదాయ వనరులకు గండికొట్టింది. ఏకపక్షంగా నూతన విద్యావిధానాన్ని రుద్దుతోంది. డిగ్రీ కోర్సుల్లో మార్పులు, సిలబస్ తయారీ, జాతీయ స్థాయి పోటీ పరీక్షల నిర్వహణ మొదలైన అంశాలన్నిటినీ 'నూతన విద్యా విధానం' ద్వారా కేంద్రం తన ఆధీనంలోకి తీసుకుంది. రాష్ట్రాల హక్కులను కబళించడానికి పదే పదే ప్రయత్నాలు చేస్తోంది. రాజ్యాంగ వ్యవస్థలు, సంస్థలను కూడా నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోంది. న్యాయ వ్యవస్థ, ఎన్నికల కమిషన్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థలపై ఒత్తిడి పెరిగింది. సమాచార హక్కు చట్టం ద్వారా అంతో ఇంతో ప్రజలకు సమాచారం బహిర్గతమయ్యే అవకాశమున్నా...ఆర్టీఐ కమిషనర్ల అధికారాలను గణనీయంగా తగ్గించి, స్వతంత్రంగా వ్యవహరించకుండా చేసింది. దీని ద్వారా ప్రభుత్వ వ్యవహారాలు ప్రజలకు తెలియకుండా నియంత్రించగలిగింది. అవినీతిని వెలికితీసే 'కాగ్' ను నిర్వీర్యం చేసేసింది. నోట్ల రద్దు, రాఫెల్ డీల్ పై సరైన విధంగా స్పందించడంలో 'కాగ్' విఫలమైనట్టు స్పష్టంగా కనిపించింది. ఆర్థికవేత్తలు ఆర్బీఐ చైర్మన్లుగా ఉంటుండగా, చరిత్రలోనే మొదటిసారి 'చరిత్ర' సబ్జెక్టు చదివిన శక్తికాంతదాస్ ను చైర్మన్ గా నియమించి ఆర్బీఐని తన చెప్పుచేతల్లోకి తీసుకు వచ్చేసింది. సీబీఐ అయితే కేంద్ర ప్రభుత్వానికి పంజరంలో చిలకలా మారిపోయింది. పాలకుల రాజకీయావసరాలకు అనుగుణంగా వారి ప్రత్యర్థులను ముప్పు తిప్పలు పెట్టడానికి సిబిఐ కి ఇ.డి, ఐ.టి కూడా తోడైంది. ఎన్నికలు జరుగుతున్న తీరును చూస్తుంటే ఎలక్షన్ కమిషన్ కూడా పాలకుల ఒత్తిడితో స్వతంత్రంగా వ్యవహరించలేకపోతున్నట్టు తెలుస్తోంది.

గోప్యత.. నిఘా..

ప్రజలకు, దేశానికి తెలియాల్సిన విషయాల పట్ల గోప్యతను పాటించేలా విధానాలు రూపొందిస్తున్న ప్రభుత్వం...తమకు అనుకూలంగా లేని వారి వ్యక్తిగత గోప్యతను సైతం లెక్క చేయకుండా వారిపై నిఘా పెంచినట్టు స్పష్టం అవుతోంది. దీనికి అనేక ఉదాహరణలను మనం చూడవచ్చు. సొంత పార్టీని ఆర్థిక ఇబ్బందుల నుంచి దూరం చేసుకోవడంతో పాటు విపక్షాలు, ప్రాంతీయ పార్టీలకు విరాళాలు దొరకకుండా చేయడానికి, ఇంకా ఏ వ్యాపారవేత్త ఏ పార్టీకి ఎంత విరాళాలు ఇచ్చేలా ప్రజలకు తెలియకుండా ఉండడానికి ఎలక్టోరల్ బాండ్లను తీసుకువచ్చింది. వీటి ద్వారా పార్టీలకు ఇచ్చే విరాళాల వ్యవస్థలో పారదర్శకత నెలకొనడానికి బదులు అది మరింత సంక్లిష్టంగా తయారైంది. దీని ద్వారా ఎక్కువ లాభం పొందింది బిజెపి యే.. ఎన్నికల బాండ్ల ప్రక్రియ మొదలైన తర్వాత 2018 మార్చి నుంచి 2021 జనవరి వరకు రూ.6534.78 కోట్ల విలువైన 12924 బాండ్లు జారీ అయ్యాయి. 2019 సార్వత్రిక ఎన్నికలప్పుడు



కార్పొరేట్ల నుంచి అందిన నిధుల్లో 95 శాతం ఒక్క బిజెపి ఖాతా లోకే వెళ్లిపోయాయి. 2020లో సైతం 52 శాతం నిధులు బిజెపి కే అందాయి. అంతేకాకుండా పార్టీలకు ప్రభుత్వమే విరాళాలు సమకూర్చాలన్న ప్రతిపాదనను తీసుకురాగా, దీనిని ఎన్నికల కమిషన్ వ్యతిరేకించడంతో ఆగిపోయింది. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంపై ఫ్రాన్స్ జుడిషియల్ దర్యాప్తునకు ఆదేశించినా.. ఇక్కడ మాత్రం సుప్రీం కోర్టు ద్వారా క్లీన్ చిట్ తెచ్చుకొని వాటి వివరాలు ప్రజలకు బహిర్గతం కాకుండా చేసింది. డీల్ మొత్తాన్ని గోప్యంగానే ఉంచింది. అప్పటి జడ్జిపై లైంగిక ఆరోపణలు చేసిన సుప్రీం కోర్టు మాజీ ఉద్యోగిని నెంబర్ కూడా పెగాసస్ నిఘాలో ఉండడంతో రాఫెల్ డీల్, కోర్టు తీర్పుల మధ్య బ్లాక్‌మెయిలింగ్, ఇతర ఒప్పందాలు ఏమైనా జరిగాయా అని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఇప్పటికే అనుమానాలు వ్యక్తం చేశారు. కరోనా మరణాల లెక్కలను స్పష్టంగా చెప్పకుండా గోప్యంగా ఉంచింది. ఒత్తిడి రావడంతో కేవలం నాలుగు లక్షల వరకే మరణాలు ఉన్నాయని చెప్పుకొచ్చింది. తీసుకున్న రుణాలు వాపస్ రాక బ్యాంకులు క్రమక్రమంగా నిర్వీర్యమవుతున్నా ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారుల పేర్లను ఇప్పటి వరకు బయటపెట్టలేదు. ఇన్‌ఫర్మేషన్ యాక్ట్ కింద డిఫాల్టర్ల వివరాలు ఇవ్వడం సాధ్యం కాదని 'డిస్‌క్లోజర్ పాలసీ'ని ప్రవేశపెట్టింది. ఆ తర్వాత ఉద్దేశపూర్వక ఎగవేతదారుల జాబితా లోని టాప్ 50 సంస్థలు కట్టాల్సిన రూ. 68,607 కోట్ల మేర రుణాల బాకీలను బ్యాంకులు సాంకేతికంగా రద్దు చేసినట్లు ఆర్.బి.ఐ వెల్లడించింది. నల్లధనాన్ని వెనక్కి తీసుకువస్తామని చెప్పినా.. ఇది ఇప్పటి వరకు సాధ్యం కాలేదు. కనీసం నల్లధనాన్ని దాచుకున్న వారి వివరాలు సైతం బయటపెట్టలేదు. నోట్ల రద్దు ఎందుకు చేపట్టారో.. దాని వల్ల కలిగిన ప్రయోజనం ఏమిటో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ వివరణ ఇవ్వలేకపోయింది.

ప్రభుత్వ విధానాలు ప్రజలకు తెలియకుండా గోప్యత పాటిస్తున్న కేంద్రం.. ప్రజల వ్యక్తిగత గోప్యత హక్కును కాలరాస్తోంది. ఇటీవల బహిర్గతమైన పెగాసస్ కుంభకోణం దీన్ని స్పష్టం చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు చెందిన 50 వేల మంది ఫోన్ నెంబర్లపై నిఘా ఉంచారని, అందులో భారత దేశానికి చెందిన సుమారు 300 మంది ఫోన్లు హ్యాక్ చేసినట్టు చెబుతున్నా.. కనీసం విచారణకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదు. పెగాసస్ స్పై వేర్ జాబితాలో ఉన్న ఫోన్ నెంబర్లలో విపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తోపాటు.. ఎంతో మంది విపక్ష నాయకులు, జర్నలిస్టులు, మేధావులు, హక్కుల కార్యకర్తల పేర్లు ఉన్నాయి. ప్రభుత్వమే వారిపై నిఘా ఉంచిందని ఆరోపణలు ఉన్నా.. విచారణకు విపక్షాలతోపాటు అందరూ డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన కానరావడం లేదు.

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఇప్పటికే ప్రజాస్వామ్యం ఎంతో బలహీనపడిందని స్వీడన్‌కు చెందిన వీ-డెమ్ ఇన్‌స్టిట్యూట్ ఒక నివేదికలో పేర్కొంది. 179 దేశాల జాబితాలో భారత్ 90వ స్థానంలో నిలిచింది.

అధికారాన్ని శాశ్వతం చేసుకోవడం కోసం భావ ప్రకటన స్వేచ్ఛ, మీడియా స్వతంత్రతను కబళించడం, భిన్నాభిప్రాయాలను అణచివేయడం వంటి చర్యలకు బిజెపి పాల్పడుతోంది.

ముంచుకొస్తున్న ముప్పును ఇప్పటికైనా గ్రహించకపోతే ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ప్రజలు చైతన్యవంతులైతేనే రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శకతను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలం.





# రైతులా మారు వేషంలోఎరువుల షాపుకి విజయవాడ సబ్‌కలెక్టర్

కైకలూరు, ప్రజాపాలన ప్రతినిధి: ఓ వ్యక్తి నేత లుంగీ పాత చొక్కా మెడలో తువ్వాలుతో ఎరువుల షాపులోకి వెళ్లారు. యూరియా, డీఏపీ ఒక్కో కట్ట లెక్కన ఇవ్వమని అడిగారు. యూరియాకు రూ.280, డీఏపీకి రూ.1,250 తీసుకున్న వ్యాపారి బిల్లు ఇవ్వకుండా తెల్లపేపరుపై రశీదు రాసి ఇచ్చారు. యూరియా కట్టపై రూ.266.50, డీఏపీ కట్టపై 1,200 చొప్పున ఎమ్మార్పీ ఉండటంతో ప్రభుత్వ ధరలకు కాకుండా అధికంగా ఎందుకు విక్రయిస్తున్నావని వ్యాపారిని ప్రశ్నించారు. ఆ తర్వాత మరో షాపుకు వెళ్లారు. అక్కడా ఎరువులు కావాలని అడిగారు. స్టాక్ ఉన్నా లేవని యజమాని చెప్పారు. అక్కడి నుంచి మరో షాపుకు వెళ్లారు. అక్కడా ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే అధికంగా వసూళ్లు చేస్తున్నట్లు గుర్తించారు. కొద్దిసేపటికి స్థానిక తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది షాపుల దగ్గరకు వెళ్లారు. ఓ ఫెర్టిలైజర్స్‌లో అధిక స్టాకు ఉన్నట్లు తనిఖీల్లో గుర్తించారు. రైతుల వద్ద నుంచి ఆధార్, బయోమెట్రిక్ వేసి ఎరువుల అమ్మకాలు చేయకుండా నియమం నిబంధనలు పాటించకపోవడంతో రెండు దుకాణాలను సీజ్‌చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇంతకీ రైతులా మారు వేషంలో వెళ్లింది ఎవరో తెలుసా? విజయవాడ సబ్‌కలెక్టర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్. కైకలూరులో ఎరువుల షాపుల్లో తనిఖీల తర్వాత అధికారులతో కలిసి ముదినేపల్లిలో ఎరువుల షాపులో తనిఖీలు చేశారు. ముదినేపల్లిలో సబ్ కలెక్టర్ వెళ్లిన షాపు మూసి వేసి ఉండటంతో అక్కడి రైతులను వాకబు చేశారు. అక్కడా ఎంఎ ఆర్ పి ధరల కన్నా అధికంగా అమ్ముతున్నారని రైతులు ఫిర్యాదు చేశారు. షాపు యజమానిని పిలిపించి చర్యలు తీసుకోవాలని అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఆ పక్కగా వచ్చిన రైతుల హృదయాలు ఉప్పొంగాయి. సబ్ కలెక్టరు ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ ఎరువులు నిల్వ ఉన్నప్పటికీ కృత్రిమ కొరత సృష్టించడం, బిల్లు ఇవ్వకపోవడం, అధిక ధరలకు విక్రయించడం వంటి ఫిర్యాదులు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయని, జిల్లా కలెక్టరు జె.నివాస్ ఆదేశాల మేరకు వాస్తవాలను స్వయంగా తెలుసుకునేందుకు రైతుగా మారాల్సి వచ్చిందన్నారు. యూరియు బస్తాపై రూ.266.50 ఉండగా రూ.280కి, డీఏపీ ధర రూ.1200 ఉండగా రూ.1250కి విక్రయించినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేస్తున్న రెండు ఎరువుల దుకాణాలను సీజ్ చేయాలని తహసీల్దార్ సాయి కృష్ణకుమారికి ఆదేశాలు జారీ చేశారు. దుకాణదారులపై 6–ఎ కేసులు నమోదు చేశారు. అనంతరం ముదినేపల్లిలో పలు దుకాణాలను పరిశీలించారు. ముదినేపల్లి మండలం దేవపూడిలోని దుకాణంలో ఉన్న రూ.79,990 విలువైన 13 టన్నుల యూరియా విక్రయాలను 21 రోజుల పాటు నిలుపుదల చేస్తున్నట్లు ఏవో విద్యాసాగర్ తెలిపారు. ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సూర్యారావు, వ్యవసాయశాఖ ఏడీ గంగాధరరావు, ఆర్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కో భవన్‌లో జాతీయ చేనేత దినోత్సవం

**చేనేత వస్త్రాలకు బ్రాండ్ క్రియేట్ చేస్తాం: ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : 'నేతన్న నేస్తం' పథకంతో చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఆగిపోయాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం విజయవాడలోని ఆప్కో భవన్‌లో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భారతీయతకు గుర్తింపు చేనేత అని తెలిపారు. ప్రభుత్వ సాయంతో చేనేతలు నిలబడే ప్రయత్నం చేయాలని సూచించారు. చేనేతరంగం మన ప్రస్థానం.. మరో ప్రస్థానంగా మార్చుతాయని పేర్కొన్నారు. మా బట్టలు మేమే తయారుచేసుకుంటాం.. మా సంప్రదాయ వస్త్రాలు మేం చేసుకుంటామని బ్రిటిష్ వారికి మహాత్మాగాంధీ ఎలుగెత్తి చాటారని గుర్తుచేశారు. చేనేత అనే పదం వింటే నాకు గుర్తొచ్చేది చట్రంతో వస్త్రం నేయటమేనని, నాకు మరచిపోలేని మంచి జ్ఞాపకమని సజ్జల తెలిపారు. గ్రామీణ స్థాయిలో అభివృద్ధిని చాటుతాం, గ్రామ స్వరాజ్యం దిశగా అడుగు వేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే పెద్ద పెద్ద భవనాల నిర్మాణాలు కాదు, గ్రామీణ స్థాయిలోనూ సకల సౌకర్యాలు కల్పించడమన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వచనమని వివరించారు. ఖాదీ, చేనేత, పొందూరు వస్త్ర పరిశ్రమల ద్వారా తయారైన వస్త్రాలను నవతరానికి చేరువ చేస్తామని వెల్లడించారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి వెబ్ పోర్టల్‌ల ద్వారా విక్రయాలు, మార్కెటింగ్ పెంచుతామని వివరించారు. నైపుణ్యం ఉన్న చేనేతల ద్వారా భావితరాలకు శిక్షణ ఇస్తామని మంత్రి గౌతమ్‌రెడ్డి చెప్పారు. గ్రామీణ స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే అభివృద్ధి అని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలకు బ్రాండ్ క్రియేట్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ చల్లపల్లి మోహన్ రావు, చేనేత జౌళి శాఖ కార్యదర్శి శశిభూషణ్, చేనేత జౌళి డైరెక్టర్ అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ కాలుష్యం కాదు రాజకీయ కాలుష్యమే...!



తిరుపతి.ప్రజపాలన ప్రతినిధి: నిరుద్యోగ సమస్య రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తుంటే దానికి తోడు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే దివాలాకోరు నిర్ణయాలతో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని యువత అల్లాడిపోతున్నారని టి.యన్.టి.యు.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి అంబూరు సింధరాజ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తూ మౌలిక వసతులను కల్పించాలని సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తూ పరిశ్రమలను స్థాపించాలన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమలు నెలకొల్పకుండా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, ఉన్న పరిశ్రమలకు రాజకీయ రంగు పూసి అవి పక్క రాష్ట్రాలకు పోయే విధంగా చేస్తున్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమనాలో పాలుపోవడం లేదన్నారు రాయలసీమ అంటే రతనాలసీమ అనే వారు ఒకప్పుడు కానీ ఇప్పుడు రాళ్లు కొట్టుకోవడానికి కూడా కూలి దొరకని పరిస్థితి ఉందని, వెనుకబడిన రాయలసీమ జిల్లాలలో చిత్తూరు ఒకటని, అందులో గత 25 సంవత్సరాలుగా మౌలిక వసతులు లేక పోయినా ప్రాంతం మీద అభిమానంతో అమర్ రాజా ఫ్యాక్టరీ నెలకొల్పారని, ఆ రోజు నుండి ఈ రోజు దాకా దినదినాభివృద్ధి అయ్యి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు నిరుద్యోగ సమస్యలు లేకుండా వరప్రదాయిని అయినటువంటి అమర్ రాజా కంపెనీని రాజకీయ కక్షలతో ఏదో ఒక సాకు చెప్పి కరెంటు తీసివేసి, పొల్యూషన్ ఎక్కవవుతుందని, ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ఇలా ఫ్యాక్టరీ యాజమాన్యం మీద ఏదో ఒక సాకు చెప్పి ఇబ్బందులకు గురి చేస్తున్నాములే అనుకుని ఆనందపడు తున్నారని వారు కల్పించిన ఇబ్బందులు ఖర్మాగారానికి కాదు కార్మికులకు, కార్మిక కుటుంబాలకని వారు మర్చిపోయారని ఎప్పుడైతే అమర్ రాజా ఫ్యాక్టరీని మూసేసి పక్క రాష్ట్రానికి పోతుందో ఆ సంస్థ ద్వారా వచ్చే వేలకోట్ల పన్నులతోపాటు కార్మికుల కుటుంబాలు, వారి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ప్రభుత్వ పెద్దలు గమనించాలని, రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, విద్య ,ఉద్యోగం, మౌలిక వసతుల కల్పన రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని దానిని మర్చిపోయి ఉద్యోగులను, కార్మికులకును రోడ్డున పడేయటం ఎంతవరకు సమంజసమని అన్నారు మరొక విషయమేమంటే ఫ్యాక్టరీ వలన కాలుష్యం ఎక్కువై ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని కాలుష్య నియంత్రణ కమిటివారు నోటీసులు ఇచ్చారని యం.యల్.ఏ .రోజా ప్రెస్ మీట్ లో అన్నారని మరి సంస్థ యాజమాన్యం అదే పరిశ్రమలో నివసిస్తున్నారు కదా మరి కాలుష్యం వారికి వర్తించదా అని ప్రశ్నించారు ఇటువంటి సాకులు మానుకొని ఉద్యోగ, కార్మికుల పక్షాన ప్రభుత్వాలు నిలవాలని కోరుకుంటున్నామని అన్నారు.

# ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం

## పనులు చేయకుండానే మస్తర్లు నిధులు గోల్ మాల్ చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నిజనిర్ధారణ కమిటీ చర్యలు తీసుకోవాలని డిమాండ్

కొత్తపేట ప్రజా పాలన ప్రతినిధి: కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం కేతరాజుపల్లి గ్రామంలో చెరువు పూడిక తీతకు సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా 4 లక్షల 72 వేల రూపాయలు నిధులు మంజూరై విడుదలయ్యాయి. రోజుకు 40 మంది కూలీల చొప్పున ఐదు రోజులు పని చేయించి మరలా మిషన్ తో పని చేయించడం పై కేతరాజుపల్లి మాజీ సర్పంచ్ కాసా విజయ సాగర్ గ్రామస్తులు కలసి స్థానిక అధికారులకు తెలియపరిచారు. అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఉపాధి కూలీలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఉన్నతాధికారులు గన్నవరం ఏ పీ డీ వో ని పరిశీలించవలసిందిగా నియమించడం జరిగింది. ఏ పీ డీ వో చెరువు ను పరిశీలించారు. జూన్ 7వ తేదీ నుండి జూలై 11వ తేదీ వరకు 1805 మంది ఉపాధిహామీ కూలీలు పని చేశారని దాని నిమిత్తం 4 లక్షల 56 వేల రూపాయలు నిధులు ఖర్చు అయ్యాయని తన పరిశీలనలో ఈ విషయాలు వెలువడ్డాయి ఏ పీ డీ వో ఫిర్యాదు దారులకు వివరించారు. అయితే వాస్తవంగా 40 మంది చొప్పున 5 రోజులు పని చేశారని అంతకు మించి పని ఏమీ ఇక్కడ జరగలేదని దీనిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారు ఏ పీ డీ వో ను కోరారు. ఆయన మాతో మీరు ఇచ్చిన కంప్లైంట్ ప్రకారం మిషన్ తో పని జరిగిందా ఉపాధిహామీ కూలీలతో పని జరిగిందా అని మాత్రమే పరిశీలించడం జరుగుతుందని, ఉపాధి హామీ పనులు పూర్తయిన తర్వాత పంచాయతీ వారు మిషన్ తో పని చేసుకున్నా ఉపాధి హామీ పథకానికి సంబంధం లేదని మీరు ఏదైతే పని జరగడం లేదని చెబుతున్నారో అవి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని వారు చర్యలు తీసుకుంటారని ఏ పీ డీ వో స్పష్టత ఇచ్చారు. దీనిపై శనివారం ఉదయం 11 గంటలకు తెలుగుదేశం పార్టీ నిజనిర్ధారణ కమిటీ చెరువు దగ్గరకు వెళ్లి పరిశీలించారు. చెరువు పనులు పేరుతో నిధులు దుర్వినియోగం అయ్యాయని వారికి కావలసిన వారి పేరున మస్తర్లులు వేసి సొమ్ము చేసుకుంటున్నారని ,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పైన ఆయనకు కొమ్ముకాస్తున్న స్థానిక నేతలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు కోరారు. కార్యక్రమంలో రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు, అమలాపురం పార్లమెంటరీ తెలుగు యువత అధ్యక్షులు సతీష్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు నామల నాగేశ్వరరావు, కొత్తపేట నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కాసా విజయ సాగర్, మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులుకాసురెడ్డి, సిద్ధి రెడ్డి శ్రీనివాన్, అల్లూరి రామకృష్ణంరాజు, గోపిశెట్టి సత్తిబాబు, సయ్యపరాజు నరసింహ రాజు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

## విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ కు నివాళులు



ఇబ్రహీంపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి కార్యక్రమాన్ని అన్నమ్మ దివ్యాంగుల సేవా సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విద్యార్థులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవా సంస్థ వ్యవస్థాపకురాలు దాసరి వసంత కుమారి మాట్లాడుతూ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ చిన్ననాటి నుంచే అన్ని విషయాల్లో నేర్పరితనం తో పాటు చురుకుగా ఉండే వారిని, కఠిన క్రమశిక్షణ పెట్టుకొని మంచి విద్యావంతుడిగా, కవిగా, రచయితగా ఘనత సాధించిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. నిరుపేదల కోసం ఆయన స్థాపించిన శాంతినికేతన్ ద్వారా ఆంగ్లం, సంస్కృతంలో పటిష్ట వంతమైన విద్య నందిస్తూ, గీతాంజలి లాంటి గొప్ప నవలతో విశ్వ వ్యాప్తంగా గుర్తింపు పొంది, నోబెల్ బహుమతి సాధించిన తొలి భారతీయుడిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

## తల్లి పాలే బిడ్డకు శ్రేష్టం




చందోలు(పిట్టలవాని పాలెం)ప్రజాపాలన: తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టిస్తే రోగనిరోధకశక్తి తిరిగి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ కుమారి అన్నారు. మండల పరిధిలోని చందోలు గ్రామపంచాయతీ పెద్ద హరిజనవాడ అంగన్వాడీ కార్యకర్త పద్మలత అంగన్వాడి కేంద్రం లో శనివారం జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అరుణ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జాతీయ తల్లిపాల వారోత్సవాల ను ప్రతి సంవత్సరం ఆగస్టు నెల 1వతేదీ నుండి 7వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే చందోలు గ్రామ సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి మాట్లాడుతూ తల్లి పాలు పిల్లలకు ఎంతో అమృతంతో సమానం అన్నారు. డబ్బా పాలు పట్టకూడదని వైద్యులు సూచిస్తున్నారు అని పాలిచ్చే తల్లులకు తెలియజేసారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పంచామృతం లాంటిదన్నారు. తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని ఆమె అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వీరయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస రావు, వీరేంద్ర బాబు, వైఎస్ఆర్ సీపీ నాయకులు మునీర్, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు శిరీష , శివమ్మ,%జూష్త్రఅ% రూతమ్మ, %ఖఅఎ% ముబీనా, పిల్లల తల్లులు తదితరులు పాల్గున్నారు.

## నిమ్రా కరోనా చికిత్సా కేంద్రాన్ని పరిశీలించిన జేసీ



ఇబ్రహీంపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : జూపూడి నిమ్రా హాస్పిటల్ కరోనా చికిత్సా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ శివశంకర్ శనివారం పరిశీలించారు. థర్డ్ వేవ్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆక్సిజన్ సౌకర్యం కలిగిన వంద పడకల విభాగం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. వీలైనంత త్వరగా ఏర్పాట్లను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. హాస్పిటల్ యాజమాన్యం సంసిద్ధంగా ఉండాలన్నారు. జేసీతో పాటు స్థానిక అధికారులు, హాస్పిటల్ యాజమాన్యం ఉన్నారు..

## శివారు రైతుల సమస్యల పై సమీక్షా సమావేశం



పెదన ప్రజాపాలన ప్రతినిధిల: కృత్తివెన్ను మరియు బంటుమిల్లి మండలం లో శివారు రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఎద్దడి గురించి ఆయా మండల నాయకులు, రైతులు గౌరవ ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ దృష్టికి తీసుకొచ్చినారు .వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ కృష్ణ జిల్లా ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఏ. మురళీకృష్ణ రెడ్డి ని తమ కార్యాలయానికి ఆహ్వానించి, వారితో ఆయా మండల రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఎద్దడి పరిష్కారానికి శాఖాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. ఈ సమావేశంలో ఇరిగేషన్ కృష్ణా ఏ. ఈ కే శ్రీనివాసరావు, డీ.ఈ.లు భరత్ మరియు మురళీ కృష్ణ తో పాటు కృత్తివెన్ను మరియు బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు ,జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ అభ్యర్థులు మరియు రైతులు పాల్గొన్నారు..

## ఉచితంగా అనందయ్య మందు పంపిణీ



నందిగామఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: కొల్లూరు నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ (నాగేశ్వరరావు కుమారులు వెంకటేశ్వరరావు,బుజ్జీ గార్ల)ఆర్థిక సహాయం తో రాప్ స్టా ర్స్, నెహ్రూ నగర్ వేంకటేశ్వర స్వామి దేవస్థానం క మిటీ, మరిడి మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం కమి టీ ,కమ్మ హాస్టల్ కమిటీ మరియు వాకర్స్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మరిడి మ హాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద శనివారం ఉదయం 10 గంటల కి కరోనా నివారణ మందు(అనందయ్య గారి మందు) 1500 మందికి ఊచితంగా పంపిణీ చెయ్య టం జరిగింది.ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరలక్ష్మి,కేడీసీసీ డైరెక్టర్ రవిశంకర్,చిరు మామిల్ల చి న్ని,ఛాంబర్ అధ్యక్షులు రాము,శ్రీరామ మూర్తి,రాప్ స్టార్స్ అధ్యక్షులు కొప్పు సాయి,వెంకట్రావు,రాంబాబు ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామ రైతు భరోసా కేంద్రం ఆర్బీకేరి అధ్యక్షుడిగా తిరుమాని రాఘవేంద్రరావు నియామకం



పెడన,ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: : పదవుల్లో వెనుకబడిన వర్గాల వారికి పెద్దపీట వేయాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎన్.జగన్మోహన్ రెడ్డి ఆలోచనల మేరకు గౌరవ ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామ రైతు భరోసా కేంద్రం ఆర్బీకే%రి% అధ్యక్షుడిగా తిరుమాని రాఘవేంద్రరావు ను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామ రైతు భరోసా కేంద్రం ఆర్బీకేరిఅధ్యక్షుడిగా నియమితులైన శ్రీ తిరుమాని రాఘవేంద్రరావు,పెడన పార్టీ కార్యాలయంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ ని కలిసి ,తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలియజేసి ,వారు అప్పగించిన భాద్యతను రైతుల శ్రేయస్సు కొరకు పాటుపడతానని ,గౌరవ ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ కి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కొల్లాటి గంగాధర రావు కృత్తివెన్ను ఎంపీపీ అభ్యర్థి శ్రీ కూనసాని గరుడ ప్రసాద్, జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి మైలా రత్న కుమారి కృత్తివెన్ను పార్టీ అధ్యక్షులు శ్రీ వైదాని వెంకట రాజు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు శ్రీ వల్లభ బాబురావు , మరియు మాట్లం గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు..

## నడకుదురు రహదారి అభివృద్ధి చేయండి



చల్లపల్లి, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: చల్లపల్లి నుండి నడకుదురు వెళ్లే రహదారిని అభివృద్ధి చేయాలని సిపిఐ దివి ఏరియా కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు కాంగ్రెస్, జనసేన పార్టీల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సతీష్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ గత కొంత కాలంగా చల్లపల్లి నడకుదురు వెళ్లే ప్రధాన రహదారి గుంటలు ఏర్పడి పలు ప్రమాదాలకు నిలయంగా మారిందని పేర్కొన్నారు.నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తున్నాయి అనేకమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురయ్యారని తెలిపారు.చల్లపల్లి నుండి విజయవాడ వెళ్ళుటకు అవనిగడ్డ డిపో నుండి ఆర్టీసీ అధికారులు కరకట్ట మీదుగా అనేక బస్సులు నడుపుతున్నారని పేర్కొన్నారు.కావున అధికారులు స్పందించి ఈ రహదారిని అభివృద్ధి చేయాలనీ కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గొరిపర్తి రామారావు,రావి బాబురావు, సిద్ధబత్తుల వాసు,లంక నాగమల్లి, పెనుమత్స ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్,జనసేన నాయకులు పసుపులేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని ఉమాకు టీఎన్టీయూసీ నేతల పరామర్శ



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: గడ్డమణుగు దాడి కేసులో అరెస్ట్ అయి బెయిల్ పై రాజమండ్రి జైలు నుంచి విడుదలైన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గొల్లపూడి లోని ఆయన నివాసంలో టీఎన్టీయూసీ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి జైలులో పడుతుందన్నారు. వైసీపీ కక్షపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్, విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు సుంకర విష్ణుకుమార్, నాయకులు మోకర ఆది బాబు, శివయ్య, కనకారావు, సాయి, ఎ.ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలకు ప్రోత్సహించాలి: కలెక్టర్ కార్తికేయ మిశ్రా



ఏలూరు, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: నేతన్న నేస్తం' పథకంతో చేనేత కార్మికుల ప్రతి ఏటా రూ.24 వేలు ఆర్థిక చేయూత నిచ్చి ప్రోత్సహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పేర్కొన్నారు. శనివారం ఆర్ ఆర్ పేటలోని ఆప్కో షో రూమ్ నందు జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించగా, ముఖ్య అతిధిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో చేనేత కు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ప్రభుత్వ సాయంతో చేనేత వృత్తి జీవనాధారం కల కుటుంబాలు నిలబడే ప్రయత్నం చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరంలో చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, మా బట్టలు వేమే తయారు చేసుకుంటాం.. మా సంప్రదాయ వస్త్రాలు మేం చేసుకుంటామని బ్రిటిష్ వారికి మహాత్మాగాంధీ ఎలుగెత్తి చాటిన చరిత్ర కలిగి ఉందన్నారు. చేనేత వస్త్రాలకు బ్రాండ్ క్రియేట్ చేసేలా యువత చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికుల ఉపాది అవకాశం పెరిగేలా చూడాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. గత ఏడాది 2020-21 సంవత్సరం జిల్లాలో రూ.2.69 కోట్ల ఆర్థిక ప్రయోజనం రూ.24 వేలు చొప్పున 1119 మంది బ్యాంకు ఖాతాలో నేరుగా జమచేశామన్నారు. జిల్లాలో 16 ప్రాథమిక చేనేత సహకార సంఘాల కు క్యాష్ క్రెడిట్ కింద రూ.124.63 లక్షలు చేనేత ఉపాధి కోసం మంజురూ చేశామన్నారు. వివర్స్ ముద్రా పథకం కింద 2020-21 సంవత్సరం లో 87 మందికి రూ.43.50 లక్షలు మేర రుణాలను మంజూరు చేశామన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం: పడాల నాగరాజు, గుత్తి సోమరాజు, ఎమ్. నాగవరప్రసాద్, కె.నాగేశ్వరి, ఎన్.బాలవీరయ్య లను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత ,జౌళి శాఖ ఏ డి కె.అప్పారావు, డిఓ లు వెంకటేశ్వర రావు, హనుమంతరావు, డివిజినల్ మార్కెటింగ్ మేనేజర్ ఎల్. రామకృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం: కొడాలి నాని



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 7: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల, జిల్లా పరిషత్, మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్ళు, ప్రస్తుతం ఉన్న అంగన్ వాడీ కేంద్రాలను ఆరు రకాలుగా వర్గీకరిస్తున్నామని, దీనికి రాష్ట్ర కేబినెట్ కూడా ఆమోదం తెలిపిందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. శనివారం కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో జరుగుతున్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మతు పనులపై మంత్రి కొడాలి నాని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణం, మరమ్మతుల నిమిత్తం ప్రభుత్వం రూ. 5.80 కోట్ల నిధులను మంజూరు చేసిందని చెప్పారు. ఈ నిధులతో గుడివాడ రూరల్ మండలం కాశిపూడి తదితర ప్రాంతాల్లో అంగన్ వాడీ కేంద్రాల మరమ్మతు పనులు చేపట్టామన్నారు. ఇదిలా ఉండగా మన బడి నాడు - నేడు ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల దశ, దిశ మారనుందని చెప్పారు . విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు సీఎం జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ సంస్కరణలను ప్రభుత్వం అమలు చేయనుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులో అభ్యసనా నైపుణ్యాలను మెరుగుపరుస్తామని తెలిపారు. రాష్ట్రంలోని స్కూళ్ళను శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్ళు, ఫౌండేషనల్ స్కూళ్ళు, ఫౌండేషనల్ ప్లస్ స్కూళ్ళు, ప్రీ హైస్కూల్స్, హైస్కూళ్ళు, హైస్కూల్ ప్లస్ స్కూళ్ళుగా ప్రభుత్వం వర్గీకరిస్తోందన్నారు. పీపీ -1 నుండి 12 వ తరగతి వరకు జరుగుతున్న వర్గీకరణ వల్ల ఇప్పుడున్న 44 వేల పాఠశాలలు 58 వేలకు పెరుగుతాయన్నారు. విద్యార్థుల నిష్పత్తికి తగినట్టుగా ఉపాధ్యాయుల నియామకం జరుగుతుందన్నారు. దీంతో పాటు విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందుతుందన్నారు. ప్రపంచస్థాయికి తగ్గట్టుగా విద్యార్థులు తయారవుతారని చెప్పారు. సింగిల్ టీచర్ తో నడుస్తున్న పాఠశాలల్లో కూడా వర్గీకరణ ద్వారా విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా సబ్జెక్ట్ ను బోధించే వేర్వేరు టీచర్లు వస్తారన్నారు. దీనివల్ల ఉపాధ్యాయులపై పనిభారం కూడా తగ్గిపోతుందన్నారు. అర్హత ఉన్న అంగన్వాడీ టీచర్లకు కూడా ప్రమోషన్లు వచ్చే అవకాశాలు ఏర్పడతాయన్నారు. తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్ గా బోధించాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. నూతన విద్యా విధానం, నాడు - నేడు కార్యక్రమాల కోసం రూ.16 వేల కోట్లు ఖర్చు చేయడం జరుగుతోందని చెప్పారు. నూతన విద్యా విధానంపై అవగాహన కల్పించేందుకు ఓరియెంటేషన్ కార్యక్రమాలు కూడా జరుగుతాయన్నారు. అమ్మ ఒడి, ఇంగ్లీష్ మీడియం, నాడు - నేడు కార్యక్రమాల వల్ల క్షేత్రస్థాయిలో గణనీయమైన ఫలితాలు వస్తున్నాయన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగంపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందన్నారు. అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా పిల్లలను బడికి పంపాలన్న కోరిక తల్లిదండ్రుల్లో బలపడిందని మంత్రి కొడాలి నాని చెప్పారు.

# ప్రతిష్టాత్మకంగా జగనన్న కాలనీలను నిర్మిస్తున్నాం: మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు



ఏలూరు, ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసే దిశగా జగనన్న హౌసింగ్ కాలనీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని.. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో "నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు"లో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల గృహనిర్మాణ అమలుపై రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి డివిజన్ , మండల స్థాయి అధికారులు లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి మాట్లాడుతూ. ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. 400 -500 ఇళ్లు ఉన్న లేఔట్ వద్ద ఇసుక డంప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.జిల్లాలో 1,70,699 మంది లబ్దిదారులకు గృహాలు మంజరి చేసామని 1144 లే అవుట్లలో 1,08,135 ప్లాట్లు ,సొంత సైట్లలో 32,218 ప్లాట్లు మంజూరు చేసి గృహనిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే ఈ పథకం కింద సుమారు 1,13 860 మంది లబ్ధిదారులు గ్రౌండింగ్ పనులను పూర్తి చేసుకుని నిర్మాణాలను కొనసాగించడం జరుగుతోందన్నారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రతి లేఔట్ వద్ద ఒక మండల స్థాయి అధికారిని, ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు వారికి దగ్గరలో ఉన్న ప్రాంతాల నుండి ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లే ఇసుకకు ఎలాంటి ఇబ్బందులు సృష్టించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 40 కిలోమీటర్ల పైబడి ఉన్న లేఔట్లకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తోందన్నారు. ఎక్కడా కూడా అక్రమాలకు తావు లేకుండా ఇంటి నిర్మాణ పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించే మెటల్ ను జిల్లా వ్యాప్తంగా సబ్సిడీ రేట్లపై అందిస్తున్నామన్నారు. అలాగే లేఔట్ ల వద్ద ఇసుక యార్డులను ఏర్పాటు చేయలన్నారు . సిమెంటు, ఇసుక, మెటల్ లభ్యత విషయంలో, అలాగే సకాలంలో లబ్ధిదారులకు చేరవేయడం వంటి విషయాల్లో హౌసింగ్ అనుబంధ అధికారులందరూ.. సమన్వయం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ఎటువంటి అడ్డంకులు లేవని గ్రామాల సమీపం లోనే లేఔట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ,నీటి సదుపాయం ,కరెంటు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 400 నుండి 500 గృహాలు ఉన్న లేఔట్ వద్ద ఇసుక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. రీచ్ నుండి ఇసుక తీసుకు వచ్చేటప్పుడు కచ్చితంగా తూకం వేసి తీసుకురావాలని అన్నారు. లబ్దిదారులు 20 మంది ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి మెటల్ కొనుగోలు చేసుకున్నట్లయితే తక్కువ ఖర్చుతో అవుతుందని ఆయన అన్నారు . ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ. ఇళ్ల నిర్మాణాలకు వివిధ శాఖలతో గృహ నిర్మాణ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్టీల్, మెటల్, రవాణా లాంటి సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. అలాగే నియోజకవర్గాల వారీగా సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గృహ నిర్మాణ సమస్యలను పరిష్కరించడంతో పాటు గృహ నిర్మాణాలను పురోగతిలోకి తీసుకొస్తామన్నారు. గృహాల నిర్మాణం ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవాలని ,మండల స్థాయిలో కంట్రోల్ రుమాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వచ్చే 15 రోజుల్లో 16 వేల వరకూ గృహాలు బేస్మెంట్ లెవిల్ కు తీసుకురావాలని ఆయన సూచించారు . బేస్మెంట్ లెవెల్ లో ఉన్న వాటిని రూఫ్ లెవల్ కు తీసుకురావాలని ఆయన ఆదేశించారు . ఇప్పటివరకు వచ్చిన మెటీరియల్ను లబ్ధిదారులకు సక్రమంగా అందజేయాలని ఆయన ఆదేశించారు. ఏలూరు డివిజన్లో బోర్ డ్రిల్లింగ్ వెంటనే ప్రారంభించాలని ఆయన సూచించారు. కొన్ని లేఅవుట్లలో సెకండ్ లెవలింగ్ అవసరముందని పట్టణ ప్రాంతాలలో అన్ని లేఅవుట్లను గృహనిర్మాణశాఖ పిడి పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ముందుగా జేసీ (హౌసింగ్) సూరజ్ ధనుంజయ్ "నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు" నిర్మాణంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో జేసీలు డా. బి ఆర్ అంబేద్కర్ (రెవెన్యూ), శ్రీమతి పద్మావతి ( సంక్షేమం ), ట్రైనీ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ,హౌసింగ్ శాఖ జిల్లా పిడి ,వేణుగోపాల్ , డి ఆర్ ఓ డేవిడ్ రాజు, డివిజన్, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక దంపతులకు సన్మానం సర్పంచ్ రాంబాబు



ఆలమూరు ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతకారులు దంపతులను సన్మానించిన గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆలమూరు మండలం మోదుకూరు గ్రామంలో ఉన్నటువంటి చేనేత వస్త్ర కార్లు గంగన్న లక్ష్మి దంపతులను గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఘనంగా సన్మానించి ఐదు వేల రూపాయలు నగదును ఆ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు అని భారత స్వాతంత్ర్యోద్యమము లో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచింది. చేనేత అని గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు అని అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ఒకరోజు ఉండాలనే ఉద్దేశ్యంతో జాతీయ చేనేత దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. నాడు ప్రతి చేనేత కార్మికుని ఇల్లు మగ్గాల చప్పుళ్లు, చేనేతవస్త్రాలతో కళకళలాడేవి. ఒక్కరోజు మగ్గంపై వస్త్రాలు నేస్తే వారం రోజుల పాటు కుటుంబమంతా జీవనం గడిపేదని, ప్రస్తుతం వీటికి ఆదరణ కరువైంది అన్నారు. వృద్ధులైన గంగన్న లక్ష్మి దంపతులు మగ్గం చెయ్యలేక గత్యంతరం లేని పరిస్థితిలో గ్రామంలోనే పూరి గుడిసెల్లో నివసిస్తూ కూలీ పని, లేదా గ్రామాల్లో సంచరిస్తూ చిరు వ్యాపారం చేసుకుంటూ చాలీచాలని సంపాదనతో కాలం వెళ్లదీస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వృద్ధ దంపతులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పాలన

### గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు




విజయవాడ ప్రజాపాలనప్రతినిధి: పార్టీలకతీతంగా సంక్షేమ పాలనను అందిస్తోన్న ప్రభుత్వం దేశంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఒక్కటేనని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా 26 వ డివిజన్ లోని అల్లూరి సీతారామరాజు వంతెన వద్ద నుంచి రైవస్ కాల్వ గట్టు మీదుగా మాచవరం డౌన్ వరకు డివిజన్ వైఎస్సార్ సీపీ ఇంఛార్జి అంగిరేకుల నాగేశ్వరరావు గొల్లభామ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. వీధులలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి.. ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం రైవస్ కాలువ పొంగడంతో నీళ్లు చేరిన ఇళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. తక్షణమే అక్కడి కుటుంబాలకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించారు. మరోవైపు డివిజన్ లో గడిచిన రెండేళ్లలో రూ. 2 కోట్ల విలువైన పనులు చేపట్టగా.. కోటి రూపాయల పనులను పూర్తి చేసినట్లు వెల్లడించారు. మరో రూ. కోటి పనులు వివిధ దశలలో ఉన్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా డివిజన్ లో 652 మందికి వైఎస్సార్ పెన్షన్ కానుక, 736 మందికి అమ్మఒడి, 600 మందికి ఇళ్ల పట్టాలు, 170 మందికి చేయూత, 85 మందికి కాపునేస్తం, 156 మందికి జగనన్న తోడు, 64 మంది చేదోడు, 51 మందికి వాహనమిత్ర, 193 మందికి విద్యాదీవెన పథకాల రూపంలో లబ్ధి చేకూరినట్లు వెల్లడించారు.

దిశ యాప్ బ్రోచర్ ఆవిష్కరణ

రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలు ఎక్కడకైనా తాము సురక్షితంగా వెళ్లగలమనే ధైర్యాన్ని దిశ యాప్ వారిలో నింపిందని మల్లాది విష్ణు గారు అన్నారు. తెలంగాణలో చోటు చేసుకున్న దిశ ఘటనతో చలించిపోయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అటువంటి ఘటన మన రాష్ట్రంలో జరగకూడదని, మహిళలకు పూర్తి భద్రత కల్పించాలనే ఆలోచనతో దిశ చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పుకొచ్చారు. దిశ పోలీస్ స్టేషన్లు, దిశ ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేశారన్నారు. వీటితో పాటుగా మహిళలకు మరింత భద్రత కల్పించాలనే తపనతో 'దిశ యాప్'ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్‌ను ప్రతిఒక్క మహిళ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని గ్రామ సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్, వాలంటీర్లకు సూచించారు. అనంతరం దిశ యాప్ బ్రోచర్ ను ఆవిష్కరించారు.

పులిచింతల పాపం ముమ్మాటికీ చంద్రబాబుదే

పులిచింతల 16వ నెంబర్ గేట్ పై టీడీపీ నీచ రాజకీయాలు చేస్తోందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు గారు మండిపడ్డారు. ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ చంద్రబాబు బినామీ కాదా..? అని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు కమీషన్ల కక్కుర్తే పులిచింతల ప్రాజెక్టు గేటు ఊడిపోవడానికి ప్రధాన కారణమని ఆరోపించారు. ప్రాజెక్టులో లోపాలు ఉన్నాయని 2015లోనే భద్రతా కమిటీ నివేదిక ఇచ్చినా బాబు సర్కారు బేఖాతరు చేసిందన్నారు. పులిచింతల ప్రాజెక్టు గేట్ల సంఖ్యను తగ్గించాలని నాడు దేవినేని ఉమా చేసిన నీచ రాజకీయాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ఐదేళ్లు పాలన చేశామన్న సంగతి కూడా మర్చిపోయి.. దివంగత శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారిపై నిస్సిగ్గుగా టీడీపీ చేస్తున్న విమర్శలను చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని మల్లాది విష్ణు గారు అన్నారు. కనుకనే రాష్ట్రంలో టీడీపీని ప్రజలు పూర్తిగా భూస్థాపితం చేశారని.. బీజేపీకి అసలు కేడర్ లేకుండా పోయిందని విమర్శించారు. రాజకీయ ఉనికిని నిలుపుకునేందుకు ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని మల్లాది విష్ణు గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు టిప్పు సుల్తాన్ విగ్రహంపై కూడా బీజేపీ నాయకులు వివాదాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలో యడ్యూరప్ప గారు టిప్పు సుల్తాన్ వేషధారణను అనుకరిస్తారు.. ఢిల్లీలో టిప్పు సుల్తాన్ శకటాన్ని ప్రదర్శిస్తున్నారు.. ఆయన పేరిట స్టాంపులు కూడా విడుదల చేస్తున్నారు. మరోవైపు ప్రొద్దుటూరులో టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటుపై నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఇరుపార్టీల ద్వంద్వ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని మల్లాది విష్ణు గారు చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఔట్ డేటెడ్ పార్టీగా మిగిలిపోగా.. బీజేపీ బేస్ లెస్ పార్టీగా తయారైందన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు డివిజన్ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ నాగ ఆంజనేయులు, పారా ప్రసాద్, బి.అప్పారావు, అన్సారీ బేగ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 10న నగరంలో దళిత ప్రతిఘటన ర్యాలీ



ఇబ్రహీంపట్నం ప్రజాపాలన ప్రతినిధి :దళిత చట్టాలు దుర్వినియోగం, దళిత సంక్షేమ నిధుల మళ్లింపునకు నిరసనగా ఈ నెల 10వ తేదీ విజయవాడ నగరంలో జరిగే దళిత ప్రతిఘటన నిరసన ర్యాలీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు మందా మురళీ మోహన్ కోరారు. ఇబ్రహీంపట్నంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ చట్టాలను కక్ష సాధింపునకు వాడుకుంటుందని, అందుకు మాజీ మంత్రి దేవినేని ఉమాపై పెట్టిన అక్రమ కేసులే నిదర్శనమన్నారు. అలాగే దళిత సంక్షేమ నిధులను మళ్లిస్తూ దళితులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు, దళిత రైతులు ట్రాక్టర్ల కొనుగోలు, నిరుద్యోగ యువత ఉపాధికిఆర్థిక సాయం లభించేదని ఇప్పుడు ఆ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు ఎక్కువయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ దళిత వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10న జింఖానా గ్రౌండ్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో టీడీపీ ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్వీపర్స్, సెక్యూరిటీని కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ లో కలపాలి: సీఐటీయూ



ఇబ్రహీంపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : స్వీపర్స్ అండ్ సెక్యూరిటీని కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ లో కలపాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎం.మహేష్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం సీఐటీయూ మండల కార్యాలయంలో స్వీపర్స్ అండ్ సెక్యూరిటీ అధ్యక్షురాలు కె.ఝాన్సీ అధ్యక్షతన శనివారం ప్రథమ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేష్ మాట్లాడుతూ ఆంజనేయ టవర్స్ లోని పే అండ్ అకౌంట్స్ విభాగం సీ బ్లాక్ లో విధులు నిర్వహిస్తున్న స్వీపర్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బందికి తక్షణమే కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. స్వీపర్స్ రూ.5 వేల అరకొర జీతాలతో ఏ విధంగా పని చేస్తారని ప్రశ్నించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని కోరారు. జీతాలు నెలనెలా రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్వీపర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షురాలిగా కె.ఝాన్సీ, కార్యదర్శిగా పి.బుజ్జి బాబు, మరో ఐదుగురు సభ్యులతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సమావేశంలో ఆంజనేయ టవర్స్ సీ బ్లాక్ స్వీపర్స్ పోచమ్మ, సామ్రాజ్యం, నాగలక్ష్మి, జానీ బీ, కుమారి, నాగమణి, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

## వల్లభరావు పాలెం లో గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం



పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధి లోని వల్లభరావు పాలెం గ్రామంలో శనివారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ణి ఎస్. వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవం ప్రాధాన్యతను వివరించారు. తల్లిపాలు బిడ్డలకు తాగించడం వలన ఆరోగ్యవంతంగా ఉంటారని అలానే తల్లులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాలు ప్రాధాన్యతను కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేషమ్మ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



చల్లపల్లి, ఆగష్టు -7: ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 9న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని అఖిలపక్ష పార్టీ నాయకులు పిలుపునిచ్చారు శనివారం చల్లపల్లి గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అందరు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు దేశానికి రైతాంగానికి నష్టదాయకమైన మూడు చట్టాల వలన రైతాంగం ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పునుకుంటుందని ఆరోపించారు ఎన్నో సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నాలుగు చట్టాలను తీసుకువచ్చిందని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 9వ తేదీన జరిగే నిరసన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున రైతులు కార్మికులు ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గొరిపర్తి రామారావు రావి బాబురావు కౌలురైతు సంఘం జిల్లా నాయకులు వాక రామచంద్రరావు సిఐటియు కృష్ణ ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ సిపిఐ ఎంఎల్ నాయకులు రాంబాబు న్యూ డెమోక్రసీ నాయకులు జనార్ధన్ టిడిపి నాయకులు మోర్ల రాంబాబు సిపిఎం నాయకులు ఎన్నికల వసంతరావు నంద్యాల ఏసుప్రభు నాగరాజు వెంకటేశ్వరరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## జగనన్న పచ్చతోరణం -వనమహొత్సవం -2021" లో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్ బాణావతు శ్రీని వాసరావు



వత్సవాయి న్యూస్: (ప్రజాపాలన ప్రతినిది) జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా మండలం లోని గోపినేనిపాలెం గ్రామంలో గ్రామ సచ్చివాలయం నుం డి మక్కపేట రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ బాణావతు శ్రీనివాస రావు శని వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పిలు పుమేరకు వనమహొత్సవం 2021 లో భాగంగా రా ష్ట్ర వ్యాప్తంగా ఐదు కోట్ల మొక్కలు నాటేందుకు ప్రణా ళికలు సిద్ధం చేశారని ,పచ్చదనంలో రాష్ట్రం దేశంలో నే రెండో స్థానంలో ఉందని ,దానిని ప్రథమ స్థానానికి తెచ్చేందుకు అందరూ కృషి చేయాలని, మొక్కలు నా టడమే కాకుండా వాటిని పరిరక్షించుకునే బాధ్యత కూడా తీసుకోవాలని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడంతో పా టు స్వచ్ఛమైన ప్రాణవాయువును పొందవచ్చని ప్రా ణవాయువును అందించే మొక్కలు సైతం మానవ మనుగడలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంట రీ లు, ప్రజలు పాల్గొన్నారు.

## 20 మంది మైనర్ బాలబాలికలకు ట్రాఫిక్ నిభందనలపై కౌన్సిలింగ్



మచిలీపట్నం ఆగష్టు 07, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్ గారి ఆదేశాల మేరకు బందరు ట్రాఫిక్ డి.ఎస్.పి భరత్ మాతాజీ ఆధ్వర్యంలో మచిలిపట్నంలో వివిధ ప్రాంతాలలో మైనర్ డ్రైవింగ్ చేస్తున్న యువకులకు ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, సుమారు 20 మంది మైనర్ డ్రైవింగ్ చేస్తున్న పిల్లలను మరియు వారి తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి, చట్టాలపై అవగాహన కల్పించి, ఇకపై మైనర్ డ్రైవింగ్ చేయకుండా వారితో ప్రతిజ్ఞ చేయించి, తగు జాగ్రత్తలు మరియు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆర్.ఐ విజయ సారధి మరియు ఎస్.ఐ రాజేష్ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ఈ మధ్య కాలంలో జరిగిన రహదారి ప్రమాదాలు లో ఎక్కువ శాతం మంది యువకులే బలయ్యారని, సరదా కోసం వాహనాల జోలికెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, యువకులకు హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్ళిన తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంతేకాకుండా వారికి వాహన చట్ట ప్రకారం జరిమానా విధించి వెంటనే వారిచేత డబ్బులు కట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని వ్యక్తి మృతి



.పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక ఇంటూరు రోడ్ లో గత అర్ధరాత్రి లేలాండ్ వాహనం ద్విచక్ర వాహనం పై ఉన్న వ్యక్తిని ఢీ కొనడం తో మృతి చెందిన సంఘటన పొన్నూరు పట్టణంలో జరిగింది . చెరుకుపల్లి ఆరంబాకం గ్రామానికి చెందిన శివరామకృష్ణ పొన్నూరులో విధులు నిర్వహించుకొని అర్ధరాత్రి ఆరంబాకం గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఇంటూరు రోడ్డు లో లేలాండ్ వాహనం ఢీకొని శివరామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పొన్నూరు అర్బన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి శివరామకృష్ణ మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువులకు సమాచారం ఇచ్చారు.

## తల్లి పాల వారోత్సవాలు




కోడూరు -ప్రజాపాలన: ప్రతినిధి- కోడూరు మండలం బడే వారి పాలెం అంగన్వాడి స్కూల్ వద్ద ఏ ఎన్ ఎం. ఏం సౌజన్య. ఎం ఉదయశ్రీ. ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ పరిధిలోని పలువురు చిన్న పిల్లల తల్లులు పాల్గొనగా పిల్లలకు పుట్టిన వెంటనే కన్నతల్లి పాలు పట్టించడం వారి ఎదుగుదలకు రోగనిరోధక శక్తికి ఎంతగానో దోహదపడుతుందని మరే ఇతర బలమైన ఆహారం ఇవ్వలేని ప్రోటీన్లను తల్లిపాల వల్లే బిడ్డకు అందుతాయని తెలిపారు. అందువల్ల ప్రతి తల్లి వారి పిల్లలకు తప్పనిసరిగా మూడు సంవత్సరాలు నిండే వరకు తల్లిపాలు ఇవ్వాలని అంగన్వాడి వద్ద ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని ప్రతి తల్లి తప్పనిసరిగా తీసుకుంటూ తమ బిడ్డలను ఆరోగ్యంగా పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్. అంగన్వాడీ టీచర్లు. ఆశ వాలెంటీర్లు. పాల్గొన్నారు.

## బ్లాక్ ఫంగస్ వ్యాధి గ్రస్తుడికి కోడూరు రెడ్ క్రాస్ చేయూత



కోడూరు -ప్రజాపాలన: ప్రతినిధి- కరోనా వైరస్ సోకిన అనంతరం బ్లాక్ ఫంగస్ బారినపడి కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందిపడుతున్న సనకా నాగరాజు కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కోడూరు రెడ్ క్రాస్ సొసైటీ వారు ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనందిచారు పలువురు దాతలను ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కోడూరు మండలం నరసింహపురం రోడ్డులో స్టిక్కరింగ్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న సనకా నాగరాజు అనే వ్యక్తి గత కొద్ది కాలం క్రితం కరోనా మహమ్మారి బారిన పడి పూర్తిగా కోలుకోకముందే బ్లాక్ ఫంగస్ బారినపడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడన్న విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోడూరు మండల శాఖ వారు వారి సభ్యుల ఆధ్వర్యంలో కోడూరు లోని ప్రముఖ వ్యాపారస్తులు బూరుగడ్డ హరినాద్ బాబు పలువురు సభ్యుల ఆర్థిక సౌజన్యంతో 25 కేజీల బియ్యం, నెలకు సరిపడా సరుకులు, కూరగాయలు, 10 వేల రూపాయల నగదును వారికి అందజేశారు వీరితో పాటు తూనుగుంట్ల మహేష్, వేజెండ్ల శ్రీనివాసరావు, అద్దేపల్లి మణికంఠ, రేపల్లె యోగ ప్రకాష్,సనకా శ్రీ రాంబాబు, అద్దంకి కృష్ణ, కంచర్ల పల్లి మహేష్, తోట నాగ గోపి ,జొన్నా రవిశంకర్ ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా సనకా నాగరాజు కుటుంబ సభ్యులకు మరికొంతమంది ఆర్థిక చేయూత అందించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించవలసిందిగా కోడూరు రెడ్ కాస్ట్ సొసైటీ వారు కోరారు.

## పేద బ్రాహ్మణ కుటుంబానికి 50,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి : నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ కు చెందిన బ్రాహ్మణుడు రెంటచింతల శేషు నారాయణ (42) ఇటీవల కరోనాతో ఆకస్మిక మృతి చెందిన నేపథ్యంలో నేడు ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలిపి వారి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. వారికి ఆర్థిక తోడ్పాటు అందించాలనే సంకల్పంతో నేడు వారి కుటుంబానికి కపిలవాయి విజయ కుమార్ సహకారంతో 50,000 /- అక్షరాల యాభై వేల రూపాయలు అందించారు. వారి కి ముగ్గురు సంతానం కాగా వారందరి చదువులకు సంబంధించిన బాధ్యతలు తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా విజయ్ జ్యూయలర్స్ అధినేత కపిలవాయి విజయకుమార్ పాల్గొన్నారు.



# తమన్నా రోల్ పై 'మాస్ట్రో' మేకర్స్ పెద్దగా ఫోకస్ చేయడం లేదా..?



బాలీవుడ్ లో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'అంధాదున్' చిత్రాన్ని తెలుగు తమిళ భాషల్లో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. తెలుగులో యూత్ స్టార్ నితిన్ హీరోగా "మాస్ట్రో" పేరుతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ బ్లాక్ కామెడీ క్రైమ్ థ్రిల్లర్ కి మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ హీరోయిన్ గా నటిస్తుండగా.. మిల్కీ బ్యూటీ తమన్నా కీలక పాత్ర పోషిస్తోంది. హిందీలో టబు నటించిన బోల్డ్ అండ్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో తమన్నా కనిపించనుంది.'అంధాదున్' తెలుగు రీమేక్ లో ఎలాంటి మార్పులు చేయకపోతే.. 'మాస్ట్రో' చిత్రంలో తమన్నా ది కీ రోల్ అనే చెప్పాలి. హీరోయిన్ కంటే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ఆమె పాత్ర చుట్టూనే ఈ సినిమా కథ అంతా నడుస్తుంది. అయితే ఎందుకో 'మాస్ట్రో' మూవీలో తమన్నా రోల్ పై మేకర్స్ పెద్దగా ఫోకస్ చేయడం లేదనే టాక్ వినిపిస్తోంది.'మాస్ట్రో' చిత్రంలో స్టార్ హీరోయిన్ తమన్నా నటిస్తున్నారనే అనౌన్స్ మెంట్ అయితే ఇచ్చారు కానీ.. ఆమె రోల్ గురించి ప్రత్యేకంగా ప్రమోషనల్ కంటెంట్ ఏమీ వదలలేదు. ఇప్పటి వరకు ప్రచార చిత్రాల ద్వారా నితిన్ ఇందులో అంధుడిగా కనిపించనున్నారని చెబుతూ వచ్చిన చిత్ర యూనిట్.. టీజర్ లో కూడా తమన్నా రోల్ ని ప్రస్తావించలేదు. అయితే ఇప్పుడు తాజాగా వదిలిన 'వెన్నెల్లో ఆడపిల్ల' పాట చివర్లో సింపుల్ గా మిల్కీ బ్యూటీని చూపించేశారు.ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న తమన్నా కు.. నితిన్ కంటే కాస్త ఎక్కువ క్రేజ్ ఉందని అనుకోవచ్చు. అలాంటప్పుడు మూవీని హీరోతో పాటుగా ఆమె పేరుతో కూడా ప్రమోట్ చేసుకోవచ్చు. కానీ 'మాస్ట్రో' మేకర్స్ మాత్రం ఆ విధంగా ఆలోచించడం లేదని అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. మరి అందుకే తమన్నా పై చిత్ర బృందం పెద్దగా దృష్టి పెట్టడం లేదేమో అని టాక్ వినిపిస్తోంది. ఇకపోతే 'మాస్ట్రో' చిత్రంలో తమన్నా భర్తగా సీనియర్ నరేశ్ నటిస్తుండగా.. ప్రియుడిగా జిషు సేన్ గుప్తా కనిపించనున్నారు. రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పణలో శ్రేష్ఠ మూవీస్ బ్యానర్ పై ఎన్.సుధాకర్ రెడ్డి - నికిత రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# లక్షలు దాటి కోట్లు చేరిన సంపూ బాబు



బర్నింగ్ స్టార్ సంపూర్నేష్ బాబు సినిమాలు వరుసగా రాబోతున్నాయి. కాలీఫ్లవర్.. బజార్ రౌడీలతో పాటు మరో సినిమాను కూడా ఈయన మొదలు పెట్టాడు. ఈనెలలో బజార్ రౌడీ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగస్టు 20వ తారీకున విడుదలకు సిద్దం అయిన బజార్ రౌడీ సినిమా కోసం మేకర్స్ ఏకంగా రెండున్నర నుండి మూడు కోట్ల వరకు ఖర్చు చేసినట్లుగా సమాచారం అందుతోంది. ప్రస్తుతం ఆ సినిమా బిజినెస్ చేసే పనిలో ఉన్నారు. సంపూ కెరీర్ లో ఇది భారీ బడ్జెట్ చిత్రంగా చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు లక్షల్లోనే ఈయన సినిమాలు ఉండేవి. కాని ఇప్పుడు మాత్రం ఈయన సినిమా కోటి దాటి ఏకంగా మూడు కోట్లు చేరిదంటూ ఇండస్ట్రీ వర్గాల వారు చెబుతున్నారు.బజార్ రౌడీ కామెడీతో కాస్త ఆకట్టుకున్నా కూడా వసూళ్ల రూపంలో కొంత.. శాటిలైట్ మరియు ఓటీటీ ద్వారా మరి కొంత రావడం ఖాయం. కనుక సినిమా బ్రేక్ ఈవెన్ సాధించే అవకాశం ఉందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. బజార్ రౌడీ బ్రేక్ ఈవెస్ సాధిస్తే ముందు ముందు సంపూర్నేష్ బాబు మార్కెట్ 5 కోట్ల వరకు పెరిగే అవకాశం ఉంటుంది. తద్వారా ఆయన పారితోషికం కూడా భారీగానే పెంచే అవకాశాలు ఉన్నాయంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కరోనా సెకండ్ వేవ్ తర్వాత సినిమాలు థియేటర్ల ద్వారా విడుదల అవుతున్నా కూడా జనాలు ఇంకా పూర్తి స్థాయిలో ఆసక్తిచ ఊపడం లేదు. ఆగస్టు చివరి వారంలో ఈ సినిమా రాబోతుంది కనుక అప్పటి వరకు పరిస్థితులు ఏమైనా మార్పు వస్తుందో చూడాలి. సంపూర్నేష్ బాబు సినిమా అంటే అందరిలో కాకున్నా కొందరిలో ఇంట్రెస్ట్ అయితే కచ్చితంగా ఉంది. ఆయన సినిమాల కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు కనుక పాజిటివ్ టాక్ వస్తే టైమ్ పాస్ కు వెళ్దాం అనుకునే వారు చాలా మందే ఉంటారు. కనుక బజార్ రౌడీతో థియేటర్ల వద్ద సందడి వాతావరణం నెలకొనబోతుందా అనేది చూడాలి.

# నటనే కాదు ఈసారి డ్యాన్సులతోనూ కొడతాడు



వర్షం దర్శకుడు శోభన్ వారసుడు సంతోష్ శోభన్ హీరోగా నటించిన ఏక్ మినీ కథ ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. యువి సంస్థ నిర్మించిన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ ఏక్ మినీ కథతో మంచి ముద్ర వేసిన ఈ యువహీరో బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో కెరీర్ పరంగా బిజీ అవుతున్నారు. తదుపరి మంచి రోజులు వచ్చాయి అనే చిత్రంలో సంతోష్ నటించారు. ఇందులో మెహ్రీన్ కథానాయిక. ఈ మూవీ కూడా త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.ఏక్ మినీ కథ విషయంలో నటన తదితర అంశాలపై దృష్టి పెట్టి సక్సెస్ కొట్టిన సంతోష్ శోభన్ ఈసారి డాన్స్ ఫైట్స్ తదితర విషయాలుపైనా ఫోకస్ పెట్టారట. మంచి రోజులు వచ్చాయి సినిమాలో సంతోష్ నటనతో పాటు డాన్స్ లు కూడా అదరగొట్టాడని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో థియేటర్ కి విడుదల చేయాలన్నది మేకర్స్ ప్లాన్. సినిమా అన్నిపనులు పూర్తి చేసుకుని రిలీజ్ కి రెడీగా ఉంది. విడుదల తేదీని ప్రకటించాల్సి ఉంది. ఈ సినిమా తర్వాత సంతోష్ కెరీర్ గ్రాఫ్ పెద్దగానే ప్లాన్ చేశారు. నందిని రెడ్డి దర్శకత్వంలోను ఓ సినిమాలో సంతోష్ నటించనున్నారు. 2017 తమిళ థ్రిల్లర్ 8 తోట్టక్కల్ తెలుగు రీమేక్ లో సంతోష్ శోభన్ ప్రధాన పాత్ర పోషించనున్నారని ఇటీవల కథనాలొచ్చాయి. ఈ రీమేక్ తో చిరంజీవి పెద్ద కుమార్తె సుష్మిత నిర్మాతగా తన చలన చిత్ర ప్రవేశం చేస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. 8 తోటక్కల్ కు యువ కోలీవుడ్ దర్శకుడు శ్రీ గణేష్ తెలుగు వెర్షన్ కు కూడా దర్శకత్వం వహించనున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఒక హిట్టు పడగానే యువహీరో సంతోష్ శోభన్ కి మంచి అవకాశాలొస్తున్నాయి. ప్రతిదీ సద్వినియోగం చేసుకుని హీరోగా రాణించేందుకు ప్రయత్నిస్తున్నాడు. వర్షంతో తనకు బ్లాక్ బస్టర్ ని ఇచ్చిన శోభన్ వారసుడి కెరీర్ కోసం ప్రభాస్ అండ్ యువి బ్యాక్ ఎండ్ లో సాయం చేస్తున్న సంగతి తెలిసినదే.

# కూతురి కోసం 'శాకుంతలం' సెట్స్ కు బన్నీ..!



అల్లు ఫ్యామిలీ నాల్గవ తరం నుంచి అల్లు అర్జున్ కుమార్తె అర్హ సినీ ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. క్రియేటివ్ డైరెక్టర్ గుణశేఖర్ తెరకెక్కిస్తున్న పౌరాణిక ప్రేమగాథ "శాకుంతలం" చిత్రంలో ప్రిన్స్ భరత పాత్రలో లిటిల్ ప్రిన్సెస్ అల్లు అర్హ నటిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ లో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ లో అల్లు వారి అల్లరి పిల్ల కూడా పాల్గొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా అల్లు అర్జున్ తన కూతురి కోసం సెట్స్ ను సందర్శించి సర్ప్రైజ్ చేశారు.ఈరోజు శనివారం 'శాకుంతలం' షూటింగ్ స్పాట్ కు విచ్చేసిన బన్నీ.. సెట్ లోనే కాసేపు గడిపి అల్లు అర్హ పాల్గొనే సన్నివేశాల షూటింగ్ ని గమనించారు. అల్లు అర్జున్ తో పాటుగా స్నేహ - అల్లు అయాన్ కూడా ఉన్నారు. ఈ క్రమంలో నటీనటులు సిబ్బందితో ముచ్చటించిన స్టైలిష్ స్టార్.. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ని డైరెక్టర్ గుణశేఖర్ - నిర్మాత నీలిమ గుణ బొకేతో స్వాగతం పలికారు. ప్రస్తుతం బన్నీ విజిట్ కు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.అల్లు అర్హ తెరంగ్రేటం పాన్ ఇండియా మూవీతో జరుగుతుండటం విశేషం. అల్లు ఫ్యామిలీ నాల్గవ తరం నుంచి అల్లు అర్హ 'శాకుంతలం' చిత్రంతో తెరంగేట్రం చేస్తుండటం గర్వకారణమని అల్లు అర్జున్ ఇది వరకే పేర్కొన్న సంగతి తెలిసిందే. కాగా 'శాకుంతలం' చిత్రంలో సమంత అక్కినేని - మలయాళ హీరో దేవ్ మోహన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మహాభారత గాథ ఆదిపర్వంలోని శకుంతల - దుష్యంతుడి అందమైన ప్రేమ కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. 'శాకుంతలం' చిత్రానికి సంగీత బ్రహ్మ మణిశర్మ సంగీతం సమకూరుస్తున్నారు. శేఖర్ వి జోసెఫ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ప్రవీణ్ పూడి ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో డీఆర్పీ - గుణా టీమ్ వర్క్స్ పతాకంపై నీలిమ గుణ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

# ఏజెంట్ లుక్ వెనక దాగిన టాప్ సీక్రెట్ లీక్



అక్కినేని వారసుడు అఖిల్ కెరీర్ కోసం ఎంతగా శ్రమిస్తున్నాడో చూస్తున్నాం.

తనని తాను మార్చుకోవడానికి నిరంతరం శ్రమిస్తున్నాడు. ఫెయిల్యూర్స్ ని పక్కనబెట్టి సక్సెస్ అనే ధ్యేయంతో పనిచేస్తున్నాడు. పరాజయాలు చూసి అఖిల్ ఏమాత్రం నిరుత్సాహపడలేదు. పెర్ఫామెన్స్ లో ది బెస్ట్ అందించడానికి ప్రయత్నిస్తున్నాడు. నటుడిగా షైన్ అవుతూ తనలోని తప్పుల్ని తెలుసుకుని ముందుకు కదులుతున్నాడు. లుక్ పరంగాను అఖిల్ ఎంతో షైన్ అయ్యాడు. ఈ మార్పులన్నీ ఏజెంట్ లో కనిపిస్తున్నాయి. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో ఏజెంట్ యాక్షన్ థ్రిల్లర్ జానర్ కావడంతో ఇందులో అఖిల్ లుక్ ని డిఫరెంట్ గా ఎలివేట్ చేస్తున్నారు.తాజాగా అఖిల్ నయా ట్రెండీ లుక్ ఎలా సాధ్యమైంది? అంటే.. అతడు ఎవరిని స్ఫూర్తిగా తీసుకుని రూపాంతరం చెందాడో తెలుసుకుంటే ఆసక్తి కలుగుతోంది. వెండి తెరపై సూరి సరికొత్త అఖిల్ నే చూపించబోతున్నాం.. తాజాగా అఖిల్ న్యూ లుక్ ఒకటిప్పుడు వైరల్ గా మారింది. గుబురు గెడ్డం.. మీసకట్టు..హెవీ హెయిర్ తో కొత్తగా కనిపిస్తున్నాడు. ఈ లుక్ గేమ్ ఆఫ్ థ్రోన్ లో కీలక పాత్ర ధారి అయిన జాన్ స్నోని పోలి ఉందని నెటి జనులు కామెంట్లు పెడుతున్నారు. హెచ్ బీవో లో లైవ్ అవుతోన్న గేమ్ ఆఫ్ థ్రోన్ సిరీస్ వరల్డ్ వైడ్ గా ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అందులో జాన్ స్నో పాత్రకు... వేషాధారణకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. సరిగ్గా అదే లుక్ లో ఇప్పుడు అఖిల్ కనిపంచడంతో అక్కినేని వారసుడ్ని ఆ సీనియర్ స్టార్ తో పోల్చేస్తున్నారు. లుక్ పరంగా ఏజెంట్ ముందే మార్కులు కొట్టేసాడు. కండలు మెలితిరిగిన దేహంతో అఖిల్ భీకరంగా కనిపిస్తున్నాడు. కాబట్టి ఏజెంట్ కి అప్పుడే పాజిటివ్ వైబ్స్ స్టార్ట్ అయినట్లే. ప్రస్తుతం ఏజెంట్ షూటింగ్ దశలో ఉంది. కొద్ది భాగం షూటింగ్ కూడా పూర్తయింది. అలాగే అఖిల్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ గా ఉంది. కానీ ఈ చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేయాలా? లేక థియేటర్లో రిలీజ్ చేయాలా? అన్న దానిపై చర్చ సాగుతోందని కథనాలొస్తున్నాయి. అయితే దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేద్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com